



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

మంగళవారం 2 సెప్టెంబర్ 2025 పేజీలు 8




### మాయలేడి అరాచకాలపై

# విచారణ షురూ..

- మాయలేడిపై సీపీకి స్పందనలో బాధితుడు ఫిర్యాదు
- హుటాహుటిన స్పందించిన డీసీపీ
- కృష్ణలంక పిఎస్‌లో న్యాయం జరగలేదని చెప్పడంతో సత్యనారాయణ పురం పిఎస్‌కు బదలాయింపు
- ప్రియుడు రజాక్, మొగుడు శ్యామ్‌తో మాయలేడి ప్రేమ పెళ్లిళ్లు, చిట్టీల పేరుతో చేసిన మోసాలపై ఆరా
- తాజాగా శ్రీరామ్ చిట్స్ ఏజెంట్లంటూ మోసాలు వెలుగులోకి
- బాధితుడిచ్చిన సమాచారంతో షాక్‌కు గురైన పోలీసులు
- కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధితో పాటు బెజవాడ వ్యాప్తంగా విచారణ



**సూర్య ఎఫెక్ట్**

(విజయవాడ క్రైం, మేజర్ న్యూస్)

వివరాలు 2లో

## వైసీపీ నాయకులకు బురద చల్లటమే పని

- కుమ్మరి పాలెంలో ఎన్టీఆర్ భరోసా ఫించన్ పంపిణీ కార్యక్రమం
- తొలిసారి సీఎంగా ప్రమాణ స్వీకారం చేసి 30 ఏళ్లు పూర్తి చేసుకున్న సీఎం చంద్రబాబుకు శుభాకాంక్షలు
- బుడమేర వరద పై వైసీపీ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలను ఖండించిన ఎంపీ కేశినేని శివనాథ్
- వరద బాధితుల సహాయర్థం దాతలు రూ.600 కోట్లు సీఎం రిలీఫ్ ఫండ్‌కి ఇచ్చారు
- జగన్ వరద కోసం ప్రకటించిన కోటి రూపాయలు ఎక్కడికి పోయాయో సమాధానం చెప్పాలి
- మద్యం దుకాణాల పేరుతో వైసీపీ నాయకులు దోచుకున్నారు

2





## రాష్ట్ర వ్యాప్తంగా యజ్ఞంలా పీ4

- స్వర్ణాంధ్ర సాకారానికి పేదరిక నిర్మూలన కీలకం
- మార్గదర్శుల చేయూతతో బంగారు కుటుంబాల ఎదుగుదల
- సమాజ పురోగతికి చేయందించేందుకు ఎందరో ముందుకొస్తున్నారు
- పీ4 లబ్ధిదారుకు ఆటోను అందజేసే కార్యక్రమంలో కలెక్టర్ జి.లక్ష్మీశ

వివరాలు 2లో...

## పరీక్షలు నిర్వహించిన అన్ని ఫలితాలు నెలాఖరకు విడుదల




- ఓఎమ్మార్ షీట్ ను అభ్యర్థులు సక్రమంగా పూర్తి చేయాలి
- కోర్టుల్లో కేసుల పెండింగ్ వల్ల డిప్యూటీ ఈవో, ఎఫ్ఆర్వో ఫలితాలు ఆలస్యం
- వివాదాల పరిష్కారం అయిన వెంటనే ఫలితాలు విడుదల చేస్తాం
- ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి పి. రాజాబాబు

వివరాలు 2లో..



## రాష్ట్ర వ్యాప్తంగా యజ్ఞంలా పీ4 అమలు

**ఎన్‌టీఆర్ జిల్లా/నందిగామ, సెప్టెంబర్ 01, మేజర్ న్యూస్ :** గౌరవ ముఖ్యమంత్రి సంకల్పమైన స్వర్ణాంధ్ర సాకారానికి పేదరికం లేని సమాజం కీలకమని.. ఈ నేపథ్యంలో పేదలు అన్ని విధాలా ఎదిగేందుకు ప్రవేశపెట్టిన పీ4 కార్యక్రమం రాష్ట్రంలో యజ్ఞంలా అమలవుతోందని.. జిల్లాలోనూ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సోమవారం నందిగామ ఆర్‌డీవో కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ.. కేసీపీ లిమిటెడ్ ప్రతినిధులతో కలిసి ముప్పాళ్లకు చెందిన పీ4 బంగారు కుటుంబ లబ్ధిదారు కోట వెంకటరత్నం కుటుంబానికి ఆటో అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ శూన్య పేదరికం లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా పీ4 కార్యక్రమం అమలవుతోందని.. ఎన్‌టీఆర్ జిల్లాలో దాదాపు లక్ష బంగారు కుటుంబాలు ఉన్నాయని.. ఇప్పటికే 6,400 మంది మార్గదర్శులు ముందుకొచ్చారన్నారు. కుటుంబాల ఆర్థికాభివృద్ధికి స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలతో చేయూతనందిస్తున్నారన్నారు. అవసరమైన వారికి వైద్య సేవలు, విద్యా సేవలు, నైపుణ్య అభివృద్ధి, స్వయం ఉపాధి మార్గాలు, ఉద్యోగ అవకాశాలు.. ఇలా వివిధ మార్గాల్లో చేయందిస్తున్నారన్నారు. ముప్పాళ్లకు చెందిన బంగారు కుటుంబ సభ్యుడు రోజంతా కష్టపడి సంపాదించినదంతా ఆటో అద్దెకే సరిపోతుందని.. అందుకే మార్గదర్శి ద్వారా ఆటోను సమకూర్చడం జరిగిందన్నారు. 60 శాతం మొత్తాన్ని కేసీపీ అందించిందని, మిగిలిన 40 శాతం మొత్తం బ్యాంకు రుణంగా అందజేయడం జరిగిందన్నారు. దీంతో రోజుకు రూ. 700- రూ. 800 వరకు ఆదాయం వస్తుందని, దీంతో ఆ బంగారు కుటుంబానికి ఆర్థిక సాధికారత సొంతమవుతుందన్నారు. ఇప్పటికే వెంకటరత్నం గుండె శస్త్రచికిత్సకు కూడా సాయమందించడం జరిగిందన్నారు. ఎందరో పారిశ్రామికవేత్తలు, ఎన్నారైలు, స్వచ్ఛంద సంస్థలు తాము కూడా మార్గదర్శులుగా బంగారు కుటుంబాలకు చేయూతనిస్తామని ముందుకొస్తుండటం ఆనందం కలిగిస్తోందన్నారు. సమాజం వెన్నుదన్నుతో ఎదిగాం.. సమాజం ఎదుగుదలకు తమవంతు భాగస్వామ్యం అందించాలనుకునే ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావొచ్చని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, కేసీపీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వి.మధుసూదనరావు, సిబ్బంది, ఆర్‌డీవో కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాయలేడి అరాచకాలపై విచారణ షురూ..

**మాయలేడిపై సీపీకి స్పందనలో బాధితుడు ఫిర్యాదు**

**హుటాహుటిన స్పందించిన డీసీపీ**

**కృష్ణలంక పిఎస్‌లో న్యాయం జరగలేదని చెప్పడంతో సత్యనారాయణ పురం పిఎస్‌కు బదలాయింపు**

**ప్రియుడు రజాక్, మొగుడు శ్యామ్‌తో మాయలేడి ప్రేమ పెళ్లిళ్లు, చిట్టీల పేరుతో చేసిన మోసాలపై ఆరా**

**తాజాగా శ్రీరామ్ చిట్స్ ఏజెంట్లంటూ మోసాలు వెలుగులోకి**

**బాధితుడిచ్చిన సమాచారంతో షాక్‌కు గురైన పోలీసులు**

**కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధితో పాటు బెజవాడ వ్యాప్తంగా విచారణ**

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** మాయలేడి అరాచకాలపై విసిగి వేశారిన బాధితులు ఒక్కొక్కరిగా పోలీసులను ఆశ్రయిస్తున్నారు. తాజాగా దళిత యువకుడు మాయలేడి చేతిలో ఏ విధంగా మోసపోయానోనని స్పందనలో సిపికి ఫిర్యాదు చేశారు. తక్షణమే స్పందించిన డీసీపీ సత్యనారాయణ పురం పిఎస్‌లో ఫిర్యాదు చేయండని భరోసా ఇవ్వడంతో సత్యనారాయణపురం పోలీసులను ఆశ్రయించాడు దళిత బాధితుడు.. వివరాల్లోకి వెళితే దళిత బాధితుడు ఒక కార్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. శ్రీ రామ్ చిట్స్ ఏజెంట్లంటూ మాయలేడితో పాటు సుంకర శ్యామ్ కలిసి నా వద్ద పలు దఫాలుగా అమౌంట్లు వారి సొంత అకౌంట్లలోకి వేయించుకొని తనను లక్షల రూపాయలు దోచుకొని మోసం చేశారని తీరా డబ్బులు అడిగితే రజాక్ అనే మరొక వ్యక్తితో కలిసి తనను బెదిరిస్తున్నారని స్పందన ఫిర్యాదులో బాధితుడు పేర్కొన్నాడు. గతంలో కృష్ణలంక పోలీసులను ఆశ్రయించినా తనకు న్యాయం జరగకపోగా స్టేషన్‌లోనే తనను కొట్టారని బాధితులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. మరోవైపు మాయ లేడితో పాటు భర్త శ్యామ్, ప్రియుడు రజాక్ చేసిన ప్రేమ పెళ్లిళ్లలతో బాధితుల నుంచి కోట్లు దోచేసిన వైనం గతంలో **నేటి దినపత్రిక సూర్య**లో పలు కథనాలు ప్రచురించిన విషయం విధితమే. అయితే తాజాగా శ్రీ రామ్ చిట్స్ ఏజెంట్లంటూ మోసాలు వెలుగు లోకి రావడంతో ఇంకెంతమంది బాధితులు ఉన్నారో అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. అయితే ఈ మాయలేడితో పాటు భర్త, ప్రియుడి పై ఇబ్రహీంపట్నంతో పాటు పలు స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. చూడాలి సత్యనారాయణ పురం స్టేషన్ లోనైనా పూర్తి స్థాయిలో మాయలేడి ఆమె ముఠా అరాచకాలపై విచారణ జరిపితే మరింత సంచలనాత్మకమైన విషయాలు, ఈమె చేతిలో మోస పోయిన బడాబాబుల పేర్లు కోట్లలో మోసపోయిన భాగోతాలు అన్ని వెలుగులోకి వచ్చే అవకాశముంది. చూడాలి సత్యనారాయణ పురం పోలీసులు ఏ మేరకు విచారణ జరుపుతారోనని...

## పరీక్షలు నిర్వహించిన అన్ని ఫలితాలు నెలాఖరకు విడుదల



**విజయవాడ, మేజర్ న్యూస్:** అభ్యర్థులు పరీక్ష హాల్లో ఓఎమ్మార్ షీట్ లో చేసే చిన్న, చిన్న పొరపాట్లే వారి జీవితాలను తారుమారు చేస్తాయనే విషయాన్ని తెలుసుకుని ఓఎమ్మార్ షీట్ ను సక్రమంగా పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి పి. రాజాబాబు తెలిపారు. ఏపీపీఎస్సీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కమిషన్ కార్యదర్శి పి. రాజాబాబు మాట్లాడుతూ అభ్యర్థులు పరీక్ష హాల్లో ఏ చిన్న తప్పు చేసినా వారి శ్రమ వృధా అవుతుందని, లక్షల మంది పరీక్ష రాస్తున్నారనే విషయం గుర్తించుకోవాలన్నారు. ఈ నెల 7 వ తేదీన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పోస్టులకు పరీక్ష నిర్వహించనున్నామన్నారు. అభ్యర్థులకు ఏబీసీడీ సిరీస్ లలో ఏదో ఒకదాన్ని ఎంపిక చేసిన ప్రశ్నాపత్రం అందిస్తామన్నారు. ఎలాంటి తప్పులు లేకుండా ఒఎమ్ఆర్ షీట్ ను జాగ్రత్తగా నింపాల్సి ఉందన్నారు. అభ్యర్థులు తప్పులు చేస్తే ఒఎమ్ఆర్ షీట్ ఇన్ వాలిడ్ అవుతుందని, దిద్దినా, కొట్టివేసినా, గోళ్లతో చెరిపివేసినా, వైట్ నర్ పెట్టినా ట్యాంపరింగ్ అయినట్లు ఏపీపీఎస్సీ భావిస్తుందన్నారు. ట్యాంపరింగ్ చేసిన ఒఎమ్ఆర్ షీట్లను పరిగణలోనికి తీసుకోవడం జరగదన్నారు. ఏపీపీఎస్సీ నిర్వహించే ఆయా పరీక్షల్లో అభ్యర్థులు ఏవిధమైన పొరపాట్లు లేకుండా ఓఎమ్మార్ షీట్ ను పూర్తి చేయాలని, ఎక్కువ మంది ఓఎమ్మార్ షీట్స్ లలో పొరపాట్లు చేస్తున్నారన్నారు. ఓఎమ్మార్ షీట్స్ పూర్తి చేయటానికి బ్లాక్ లేదా బ్లూ పెన్స్ ను ఉపయోగించి మాత్రమే పూర్తి చేయాలన్నారు. ఫారెస్ట్ ఉద్యోగాల పరీక్ష ల్లో 1/3 నెగెటివ్ మార్కులు ఉన్నాయి కాభట్టి అభ్యర్థులు జాగ్రత్తగా ఆలోచించి సమాధానాలు ఆయా వృత్తాల్లో నింపాలన్నారు. గ్రూప్-1, గ్రూపు-2 పరీక్షలకు సంబంధించిన కోర్టు సమస్య పరిష్కారం కాగానే ఫలితాలు వెల్లడిస్తామన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పరీక్షలు నిర్వహించడం జరిగిందని, క్వాలిఫికేషన్ కు సంబంధించి వివాదం పరిష్కారం కాగానే ఫలితాలు వెల్లడిస్తామన్నారు. కోర్టుల్లో కేసుల పెండింగ్ వల్ల డిప్యూటీ ఈవో, ఎఫ్ఆర్వో ఫలితాలు ఆలస్యం అవుతున్నాయన్నారు. ఇప్పటి వరకు 1600 పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీ వివిధ నోటిఫికేషన్లు ఇచ్చిందన్నారు. ఈ నెలాఖరుకు వివిధ పోస్టుల భర్తీకి సంబంధించి మరో 16 నోటిఫికేషన్లు ఇవ్వాల్సి ఉందన్నారు. పారదర్శకంగా వాల్యుయేషన్ పూర్తి చేసి ఫలితాలు విడుదల చేస్తామన్నారు. కోర్టుల్లో కేసుల ఉండటం వల్ల పరీక్షా ఫలితాలు ప్రకటించటం ఆలస్యం అవుతుందన్నారు. సోషల్ మీడియాలో ఏపీపీఎస్సీ పై తప్పుడు సమాచారాన్ని అందిస్తున్నారని, అది కరెక్ట్ కాదన్నారు. మహిళా రిజర్వేషన్ (హారిజాంటల్) కు సంబంధించి వివాదం వల్ల కొన్ని పోస్టుల ఫలితాలు సిద్ధంగా ఉన్నా ప్రకటించలేకపోతున్నామని కార్యదర్శి రాజబాబు తెలిపారు. కార్యక్రమంలో ఏపీపీఎస్సీ అడిషనల్ సెక్రటరీ ఐఎన్. మూర్తి, జాయింట్ సెక్రటరీ లు కేవీ ప్రసాద్, జీకే ప్రసూన లు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులకు బురద చల్లటమే పని

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** రాజకీయ పరిజ్ఞానం లేకుండా ఎన్డీయే కూటమి ప్రభుత్వం పై బురద చల్లేందుకు ప్రయత్నిస్తున్న వైసీపీ నాయకులను ప్రజలు తరిమికొట్టేందుకు సిద్దంగా వున్నారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 38వ డివిజన్ కుమ్మరి పాలెం సెంటర్ లో వృద్ధులు, వితంతువులకు ఎంపీ కేశినేని శివనాథ్ శుక్రవారం ఫించన్లు పంపిణీ చేశారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణ స్వీకారం చేసి సెప్టెంబర్ 1వ తేదీకి 30 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా టిడిపినేతలు, స్థానిక నేతలతో కలిసి రాష్ట్ర ప్రజల తరఫున శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ వైసీపీ నాయకులు ఎన్డీయే కూటమి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై, బుడమేర వరద సాయం పై చేస్తున్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. బుడమేర వరద సమయంలో ప్రభుత్వం పంపించిన వాటర్ బాటిల్స్ నే పంపిణీ చేసి బిల్డప్ ఇచ్చిన పులివెందుల ఎమ్మెల్యే వై.ఎస్.జగన్ ప్రకటించిన కోటి రూపాయలు ఎక్కడికి పోయాయో వైసీపీ నాయకులు సమాధానం చెప్పాలన్నారు. అధికారంలో వున్న ఐదేళ్లలో ఒకసారి కూడా వైసీపీ ప్రభుత్వం బుడమేర వాగులో పూడికతీత పనులు చేపట్టలేదని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల సమయంలోనే బుడమేరు వాగుకి వరద వచ్చినా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవంతో ఆసమస్యను సమర్ధవంతంగా ఎదుర్కొని వరద బాధితుల్ని ఆదుకోవటం జరిగిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పన్నెండు రోజులు వుండి విజయవాడ నగరాన్ని సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు కృషి చేశారని తెలిపారు. ఎన్యుమరేషన్ ద్వారా బాధితులందరికీ నష్టపరిహారం కింద ఆర్థిక సాయం అందజేయటంతో పాటు పాడైపోయిన వస్తువులను కూడా రిపేర్ చేయించటం జరిగిందన్నారు. నష్టపరిహారం బాధితుల బ్యాంక్ ఖాతాలకు జమ చేయటం జరిగిందని పేర్కొన్నారు. ప్రజల సొమ్ము దోచుకోవటం మినహా ఏమి చేయలేకపోయిన వైసీపీ అసమర్ధ నాయకులు మహిళల ఉచిత బస్సు ప్రయాణం పథకం పై, పెన్షన్ల పై, బుడమేర బాధితులకి సాయం అందలేదని ప్రభుత్వం అందలేదని బురద జల్లడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు.. కొంతమంది వీధి రౌడీలు,గుండాలు విజయవాడ గురించి ఆలోచించని వ్యక్తులు రాజకీయ లబ్ధి కోసం బురద జల్లే కార్యక్రమం పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. ఈ ఏడాది కాలంలో ఎక్కడైతే బుడమేరకు గండి పడిందో, అక్కడ రిపేరింగ్ వాల్ కూడా ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. బుడమేర వరద ముంపు నుంచి విజయవాడ నగరవాసులు సురక్షితంగా బయటపడటానికి సీఎం చంద్రబాబు కారణమన్నారు. అధికారంలో వున్నప్పుడు వైసీపీ నాయకులు ప్రజలను పట్టించుకోలేదని అందుకే ప్రజలు తగిన బుద్ధి చెప్పటం జరిగిందన్నారు. వరద బాధితుల సహాయార్ధం దాతలు ముందకొచ్చి సీఎం రిలీఫ్ ఫండ్ కి రూ.600 కోట్లు రూపాయలు చెక్కుల రూపంలో ముందుకొచ్చి ఇవ్వటం జరిగిందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎంతో మంది పేదలకు సాయం చేయటం జరుగుతుందన్నారు. తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో గత ఏడాది కాలంలో రూ.5 కోట్ల రూపాయిలు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలకు వైద్యసాయం కోసం అందించటం జరిగిందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ కి జవాబుదారితనం వుంటుందనే పరిజ్ఞానం లేకుండా వ్యాఖ్యలు చేయటం సరికాదన్నారు. రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి ప్రజలందరికీ అందాలని తపించే ఏకైక నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు అంటూ కొనియాడారు. సీఎంగా చంద్రబాబు ఈ 30 ఏళ్ల ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నారని, వాటిని ఎదిరించి నిలబడి ఉమ్మడి ఆంధ్రపదేశ్ ను అభివృద్ధి చేశారన్నారు..ఇప్పుడు గత ఐదేళ్లుగా విధ్వంసానికి గురైన విభజిత ఆంధ్రప్రదేశ్ ను వికాసం వైపు విజయవంతంగా నడిపిస్తున్నారని తెలిపారు.. సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు. 2014 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 200 రూపాయల వున్న పెన్షన్ ను పది రెట్లు పెంచి రెండు వేల రూపాయలు పెన్షన్ గా ఇచ్చిన ఘనత చంద్రబాబు సొంతమన్నారు. వై.ఎస్. జగన్ రెండు వేల రపాయల పెన్షన్ మూడు వేలు చేస్తానని, నాలుగు ఏళ్లు పూర్తైన కూడా మూడు వేలు ఇవ్వలేకపోయాడన్నారు.. ఎన్డీయే కూటమి అధికారంలో రాగానే గత ఏడాది జూన్ నెలలో గత మూడు నెలల బకాయి కూడా కలిపి ఏడు వేలు అందించటం జరిగిందన్నారు. ప్రతి నెల 4 వేల రూపాయలు దేశంలో ఎక్కడ లేని విధంగా పెన్షన్ ఇస్తున్న ఘనత ముక్యమంత్రి చంద్రబాబుకే దక్కకుతుందన్నారు. ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూడలేక కొన్ని ఆరాచక శక్తులు పెన్షన్ పై రకరకాలుగా విష ప్రచారం చేస్తున్నారని..వాటిని ప్రజలు తిప్పికొడుతున్న ఆ నాయకులకి బుద్ధి తెచ్చుకోవటం లేదన్నారు. ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం కలకాలం వుండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రతినెల ఖచ్చితంగా ఒకటో తేదీ ఫించన్ అందే విధంగా చర్యలు తీసుకున్న సీఎం చంద్రబాబు కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్. ఎస్ బేగ్,పశ్చిమ నియోజకవర్గ పరిశీలకులు చిట్టా బత్తుని శ్రీనివాస్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్, రాష్ట్ర నగరాల సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరుపిళ్ల తిరుమలేష్, డివిజన్ అధ్యక్షుడు సురభి బాలు, క్లస్టర్ ఇన్చార్జ్ భవానీ ప్రసాద్, తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు సుఖాసి సరిత, గొల్లపూడి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాల మాధవ, ఎ.ఎమ్.సి డైరెక్టర్ పితాని పద్మ, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షుడు నమ్మి భాను ప్రకాష్ యాదవ్, డివిజన్ సీనియర్ నాయకులు సత్తార్, టిడిపి నాయకులు సత్యం, శారద, లక్ష్మీ, యూనిట్ ఇన్చార్జ్ మోహన్ రావు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ఎలాంటి లోటుపాట్లు లేకుండా ధాన్యం సేకరణకి సంసిద్ధం కావాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో ఖరీఫ్ సీజన్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ధాన్యం సేకరణ కార్యక్రమానికి సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, శిక్షణలో ఉన్న కలెక్టర్ ఫర్హీన్ జాహిద్ తో కలిసి జిల్లాలో ధాన్యం సేకరణ కార్యక్రమం పై సంబంధిత అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ ఖరీఫ్ 2025-26 సీజన్ కు గాను రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయుటకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలన్నారు. ప్రతి క్వింటాలు ధాన్యం సాధారణం రకానికి 2,369 రూపాయలు చొప్పున, గ్రేడ్ ఏ రకానికి 2,389 రూపాయలు చొప్పున మద్దతు ధర కల్పిస్తామని ప్రతి రైతుకు పూర్తి పారదర్శకంగా నేరుగా వారి బ్యాంకు ఖాతాకు జమ చేస్తామని వివరించాలన్నారు. జిల్లాలోని రైతులందరూ వారి ధాన్యమును పూర్తిగా నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఆరబెట్టుకుని తీసుకుని రావలసిందిగా వారిని చైతన్యపరచాలన్నారు. రైతులందరూ ప్రభుత్వం కల్పించిన వాట్సాప్ షెడ్యూలింగ్ అనే అదనపు సౌకర్యాన్ని కూడా ఉపయోగించుకునేలా చొరవ చూపాలన్నారు. గ్రామాలు, మండలాల వారీగా జిల్లా మొత్తం క్షేత్రస్థాయిలో పొలం పిలుస్తుంది, తదితర కార్యక్రమాల ద్వారా గ్రామీణ వ్యవసాయ సేవకులు, మండల వ్యవసాయ అధికారులు ధాన్యం కొనుగోలుపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కలిగించాలన్నారు. ధాన్యం సేకరణ సిబ్బంది ముఖ్యంగా సాంకేతిక సహాయకులు, డేటా ఎంట్రీ ఆపరేటర్ల నియామకంతో పాటు వారికి ధాన్యం సేకరణ పై అవగాహన కలిగించాలన్నారు. జిల్లాలో ప్రస్తుతం 30 శాతం ఈ పంట నమోదు పూర్తయిందని, నూరు శాతం ఈ పంట నమోదు, ఈ కేవైసీ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మిల్లర్ల దగ్గర ఉన్న తేమ శాతం పరిశీలించే యంత్ర పరికరాలను సరిగా పనిచేస్తున్నాయా లేదా ఒకసారి పరీక్షించాలన్నారు. గోనె సంచులు, హమాలీ, రవాణా సౌకర్యాలు ఎక్కడా కొరత లేకుండా కావలసినంత ముందస్తుగానే సమకూర్చుకోవాల్సిందిగా సూచించారు. రైతులు వారే స్వయంగా ఏర్పాటు చేసుకుంటే వాటికి సంబంధించి అయ్యే ఖర్చుల నగదును ప్రభుత్వం నియమ నిబంధన మేరకు వారి బ్యాంకు ఖాతాలకు చెల్లింపులు చేస్తుందని తెలియజేయాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగజేయకుండా ధాన్యం కొనుగోలు చేయుటకు మిల్లర్లను కూడా సమాయత్తం చేయాలన్నారు. ధాన్యం రవాణా చేసే అన్ని వాహనాలకు జిపిఎస్ పరికరాలను ముందుగానే అమర్చాలని సూచించారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజరు శివరాం ప్రసాద్, డీఎస్ఓ మోహన్ బాబు, జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, మార్కెఫెడ్ జిల్లా మేనేజరు మురళి కిషోర్, మార్కెటింగ్ ఏడి నిత్యానందం, డిటిసి వెంకటేశ్వర్లు, డి సి ఓ చంద్ర శేఖర్, తూనికలు కొలతల సహాయ నియంత్రణ అధికారి భాను ప్రసాద్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# సీపీఎస్ రద్దు చేయకపోతే ఉద్యమం తప్పదు

## బీసీవై అధినేత బోడే రాయచంద్ర యాదవ్

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఏపీలో ప్రభుత్వాలు మారినా.. నాయకులు మారినా.. అధికారం మారుతున్నా ప్రభుత్వ ఉద్యోగులకు భద్రత లేకుండా పోయిందని బీసీవై జాతీయ అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ విమర్శించారు. సోమవారం ఏపీసీపీఎస్ పెన్షన్ మార్చ్ సభలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ప్రభుత్వం రైలు అయితే.. ఉద్యోగస్తులు ఇంజన్ లాంటి వారని కానీ ఈ రోజు ప్రభుత్వాలు తీసుకుంటోన్న నిర్ణయాల వల్ల, ఉద్యోగస్తుల పట్ల అనుసరిస్తోన్న విధానాలు, వేధింపులతో ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి దినదినగండంగా మారిందని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగం అంటే ఆర్థిక, ఉద్యోగ భద్రతతో పాటు పదవీ విరమణ తర్వాత పెన్షన్ భద్రత ఉంటుందన్న నమ్మకం ఉద్యోగస్తుల్లో పోయిందని విమర్శించారు. ప్రభుత్వాలు మారుతున్న ప్రతిసారి ఉద్యోగులపై వేధింపులు ఎక్కువ అవుతున్నాయని.. ఉద్యోగుల హక్కులు అణిచివేతకు గురవుతున్నాయని రామచంద్ర యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోజు రాష్ట్రంలో ఉపాధ్యాయులను నాన్ టీచింగ్ పనులకు వాడుకుంటూ.. పోలీసు, రెవెన్యూ ఉద్యోగులను అధికారంలో ఉన్న పార్టీ కార్యకర్తల్లా ట్రీట్ చేసే పరిస్థితికి ప్రభుత్వాలు దిగజారిపోయాయన్నారు. ఆర్థిక సంస్కరణల పేరుతో ఉద్యోగస్తు జీవితాలతో ప్రభుత్వాలు చెలగాటం ఆడుతున్నాయన్నారు. గత యూపీఏ ప్రభుత్వంలో వేసిన భట్టాచార్య కమిషన్ ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ తర్వాత తీసుకోవాల్సిన చర్యల గురించి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తే.. వీళ్లు సీపీఎస్ విధానంతో 20 లక్షల మంది ఉద్యోగుల జీవితాలతో చెలగాడం ఆడుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుస్తులపై నాడు కేంద్ర ప్రభుత్వానికి నిర్ణయం తీసుకునే అవకాశం ఉండి కూడా.. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల అభీష్టానికి వ్యతిరేకంగా సీపీఎస్ అమల్లోకి తీసుకువచ్చారన్నారు. నాటి నుంచి నేటి వరకు కూడా దీనిపై ఏపీ సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేస్తున్నా



ఎలాంటి ప్రయోజనం లేదని మండిపడ్డారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తాము అధికారంలోకి వస్తే సీపీఎస్ రద్దు చేస్తామని గతంలో జగన్మోహన్‌రెడ్డి, తర్వాత కూటమి నాయకులు అందరూ.. ఉద్యోగస్తుల ఓట్లతో గద్దె నెక్కాక ఉద్యోగులను మోసం చేస్తున్నారని విమర్శించారు. సీపీఎస్ రద్దు విషయంలో ఏ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని.. 2003లో డీఎస్సీ ద్వారా ఎంపికైన 16 వేల మంది ఉద్యోగులను కూడా 2004 తర్వాత అమలులోకి వచ్చిన సిపిఎస్ విధానంలోకి తీసుకువచ్చి వారికి తీవ్ర అన్యాయం చేశారని రామచంద్ర యాదవ్ వాపోయారు. దీనిపై తెలంగాణ హైకోర్టు ఆదేశాలతో అక్కడ ఉద్యోగులకు న్యాయం జరిగినా.. ఏపీ ఉద్యోగస్తుల విషయంలో ఏ ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జరిగిన డీఎస్సీ, గ్రూప్స్ నియామకాల్లో వచ్చే ఉద్యోగులకు సీపీఎస్ అమలు చేస్తారా ? లేదా గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీపీఎస్ అమలు చేస్తారో ఇప్పటికీ సరైన స్పష్టత లేదన్నారు. ఇప్పటికి అయినా ముఖ్యమంత్రి చంద్రబాబు కళ్లు తెరచి సీపీఎస్‌ను వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్ అమలు చేయాలని.. ఈ విషయంలో ఏపీ సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పోరాటానికి బీసీవై పార్టీ పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తుందని తెలిపారు. ఈ సీపీఎస్ విషయంలో ప్రభుత్వం పునరాలోచన చేయనిపక్షంలో భవిష్యత్తులో బీసీవై పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందని.. రాష్ట్ర ప్రజలు తమకు ఒక్క అవకాశం ఇస్తే ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపుతామని కూడా రామచంద్ర యాదవ్ ప్రకటించారు.

# పవన్ కళ్యాణ్ పుట్టినరోజును సేవా కార్యక్రమాలతో నిర్వహిస్తాం....



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జనసేనపార్టీ రథసారథి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ పవన్ కళ్యాణ్ పుట్టినరోజును సేవా కార్యక్రమాలతో కొనసాగిస్తామని తెలిపారుఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ సెప్టెంబర్ 2 మంగళవారం పవన్ కళ్యాణ్ పుట్టినరోజునుజనసేన పార్టీ మచిలీపట్నం కార్యాలయంలో ఉదయం 8 గంటలకు కేక్ కటింగ్ తోప్రారంభిస్తామని అనంతరం గరాల దిబ్బ గ్రామానికి చెందిన యేసు రాజు విద్యుత్ ఘాతం తో కాలు చేయి కోల్పోయారనిమైత్రి ఫౌండేషన్ ఎన్నారై చలమలశెట్టి బాలాజీదాతల సహకారంతో 90,000వేలరూలతోఏర్పాటుచేసినకృత్రిమ కాలును బాధితునికి అందజేయుట మచిలీపట్నం జనసేన పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీజిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీమచిలీపట్నం నియోజకవర్గ నగరపాలక సంస్థ, మండల పరిధిలో పలుచోట్ల జనసేన పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో,కేక్ కటింగ్ అన్నదానాలు, విద్యార్థులకు పుస్తకాల పంపిణీ,పేదలకు ఆర్థిక సహాయ పలు సేవా కార్యక్రమాల ద్వారా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకను సేవా దినోత్సవంగా ముగిస్తామని బండి రామకృష్ణపేర్కొన్నారు.

జనసేన పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్ అభిమానులుకూటమి నాయకులు అందరూఈ సేవా కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వానించారుఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు, తోట రాజేష్, జనసేన నాయకులు వీర మహిళలు డివిజన్ ఇన్చార్జిలు పట్టణ మండల జనసేన పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి కూటమి కట్టుబడి ఉంది



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** పేదల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా పథకం కింద రాష్ట్రంలో లక్షలాది మంది నిరుపేదలకు ఆర్థిక సహాయాన్ని పింఛన్ల రూపంలో అందించడం తమ కూటమి ప్రభుత్వానికే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. పమిడిముక్కల మండలం మంటాడ గ్రామంలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని పలువురు లబ్ధిదారులకు పింఛన్లను స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీరమ్మ, ఎంపీడీవో వీర్ల సీతారామరాజు, మండల ప్రత్యేక అధికారి, తెలుగు దేశం పార్టీ నాయకులు పండలనేని రమణ, గంగిరెడ్డి రాము, మోటేపల్లి బ్రహ్మేశ్వర రావు, గోపిశెట్టి రాజ్యలక్ష్మి జనసేన పార్టీ మండల అధ్యక్షుడు సనకా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యుని కుటుంబానికి ప్రమాదబీమా చెల్లింపు



**రెడ్డిగూడెం, సెప్టెంబర్ 1, మేజర్ న్యూస్:** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టీడీపీ కార్యకర్త కుటుంబానికి మంజూరైన రూ. 5 లక్షల ప్రమాదం బీమా సొమ్మును మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ సోమవారం అందజేశారు. మరో రూ. 1లక్షను బాధిత కుటుంబానికి తన సొంత నిధుల నుంచి అందజేస్తున్నట్లు ప్రకటించారు. వివరాలు ఇలా ఉన్నాయి. రెడ్డిగూడెం మండలంలోని మద్దులపర్వ ఐటీడీపీ అధ్యక్షుడు తీగల దుర్గాప్రసాద్ గతంలో జరిగిన రోడ్డుప్రమాదంలో మృతిచెందాడు. ఇతనికి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉండటంతో టీడీపీ కార్యకర్తల సంక్షేమ నిధి నుంచి రూ. 5 లక్షల ప్రమాద బీమా మంజూరైంది. ఈ సొమ్ము అతని బ్యాంకు ఖాతాలో జమ చేసిన నగదు జమ ధ్రువీకరణ పత్రాలను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ సోమవారం రెడ్డిగూడెంలో అందజేశారు. మరో రూ. 1లక్షను తన సొంత నిధుల నుంచి అందజేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ తీగల దుర్గాప్రసాద్ అకాల మరణం బాధాకరమన్నారు. అతని పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థించారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమానికి తొలి ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడానికి మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బిసి సంక్షేమ సంఘం కృష్ణాజిల్లా అధ్యక్షునిగా గూడవల్లి



**పెడన, మేజర్ న్యూస్ :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా గూడవల్లి కృష్ణార్జున రావు ఎన్నికయ్యారు. ఈ మేరకు శనివారం అమరావతి బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నూకాలమ్మ చేతుల మీదుగా కృష్ణార్జునరావు నియామక పత్రాన్ని అందుకున్నారు. అనంతరం అర్జునరావు ఒక ప్రకటనలో మాట్లాడుతూ తనపై నమ్మకంతో సంగం ఈ బాధ్యత అప్పగించినందుకు శక్తివంతం లేకుండా కృషి చేసి సంఘం అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. అనంతరం అర్జున బరావుకి పలువురు అభినందనలు తెలియజేశారు. రాష్ట్రస్థాయిలో కొంతమందికి నియామక పత్రాలు అందించారని చెబుతూ కొన్ని పదవులు కూడా మార్చడం జరిగిందని పేర్కొన్నారు. వారిలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పామర్తి వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శిగా కాలేపు. సూరిబాబు, జిల్లా కార్యనిర్వాణా కార్యదర్శిగా వేముల ప్రసాద్, పెడన నియోజకవర్గ అధ్యక్షునిగా వీరంకి శ్రీనివాసరావు, కార్యదర్శిగా పరసా. అమలేశ్వరరావు, పెడన మండల అధ్యక్షునిగా మట్టా. వెంకటేశ్వరరావు, గూడూరు మండల అధ్యక్షునిగా సిరివెళ్ల శ్రీనివాసరావు, నియామక పత్రాలు కృష్ణయ్య చేతుల మీదగా అందుకున్నారన్నారు. అంతేగాక త్వరలో పట్టణంలో బీసీ సంక్షేమ సంఘ కార్యాలయాన్ని ప్రారంభోత్సవం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ నియోజకవర్గ బీసీ సంక్షేమ నాయకులు పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ చేసిన కోడూరు కూటమి నాయకుడు



**కోడూరు మేజర్ న్యూస్ :** కోడూరు మండలంలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పథకం లబ్ధిదారులకు కూటమి నాయకులు పింఛన్లు పంపిణీ చేశారు. సోమవారం గ్రామాల్లో పలు ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి దివ్యాంగులకు పక్షవాతం బాధితులకు వితంతువులకు వృద్ధులకు పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల కుటమి నాయకులు, పిఎసిఎస్ చైర్మన్ పోతబోయిన కరుణ్ కుమార్, జనసేన టౌన్ ప్రెసిడెంట్ కోట రాంబాబు, కాగిత రామారావు, కుటను నాయకులు పాల్గొన్నారు

## గుడ్లవల్లేరులో 92.34 శాతం పెన్షన్ల పంపిణీ



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలో సెప్టెంబర్ 2025 నెల పెన్షన్ల పంపిణీ కార్యక్రమం వేగవంతంగా కొనసాగుతోంది. మండలంలోని 17 సచివాలయాలలో మొత్తం 7,015 మంది లబ్ధిదారులు ఉండగా, ఇప్పటికే 6,478 మందికి పెన్షన్లు పంపిణీ చేయబడి 92.34 శాతం పురోగతి సాధించారు. పెన్షన్ల పంపిణీకి రూ.30,93,85,000ల విడుదల కాగా రూ.28,54,40,000ల పంపిణీ చేయబడి, 92.26% ఆర్థిక పురోగతి నమోదైందని తెలిపిన ఎంపిడిఓ ఎండి ఇమ్రాన్ 92.34 శాతం పురోగతి సాధించిన మండలంలోని పంచాయతీ, సచివాలయాల పెన్షన్ల పంపిణీ సిబ్బందిని అభినందించారు.


## హరికృష్ణ జయంతి సందర్భంగా నిమ్మకూరులో నేడు ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరం



**పామర్రు మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి నందమూరి హరికృష్ణ జయంతి సందర్భంగా ఆయన స్వగ్రామమైన పామర్రు మండలం నిమ్మకూరులో 2వ తేదీ మంగళవారం ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరం లను నిర్వహిస్తున్నట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర తెలిపారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్, కొప్పర్ల లక్ష్మి చారిటబుల్ ఫౌండేషన్ (తిరుపతి)ల ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిమ్మకూరులోని టిటిడి కళ్యాణ మండపంలో ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు జరిగే ఈ శిబిరంలో వివిధ ఆసుపత్రులకు చెందిన వైద్య నిపుణులు పాల్గొని ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు అవసరమైన వారికి మందులను కూడా ఉచితంగా అందజేస్తారని తెలిపారు. అలాగే ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని కూడా ఏర్పాటు చేశామని, ఉత్సాహంతులైన వారు రక్తదానం చేయడం ద్వారా మరొకరి ప్రాణాన్ని కాపాడేందుకు సహకరించాలని ఆయన కోరారు. ఈ వైద్య శిబిరాలను నిమ్మకూరుతో పాటు పరిసర గ్రామాల ప్రజలంతా సద్వినియోగపరచుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

### శిబిర ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే వర్ల, గురుమూర్తి

కాకా మంగళవారం నిమ్మకూరులో ఏర్పాటు చేయనున్న ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరం ఏర్పాట్లను స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తిలు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ చేస్తున్న ఏర్పాట్లను వారు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యులకు, వైద్య సిబ్బందికి అలాగే పరీక్షలు చేయించుకునేందుకు వచ్చే రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు సమకూర్చాలని నిర్వాహకులను వారు కోరారు.



# రైతులకు సకాలంలో యూరియా వ్యవసాయ రుణాలు అందించండి



### ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు

**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** రైతులకు ఇబ్బందులకు గురి చేయకుండా సకాలంలో యూరియా వ్యవసాయ రుణాలు అందే విధంగా సహకరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. తిరువూరు, ఏ కొండూరు, గంపలగూడెం, విస్సన్నపేట, మండలలకు చెందిన వ్యవసాయ శాఖ అధికారులు, సహకార సంఘ సెక్రటరీలతో సోమవారం మండల కేంద్రమైన ఏ కొండూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ఆరంభం ముందు పిఎసీఎస్‌లకు రైతు సేవ కేంద్రాలకు యూరియా నిల్వ ఉండకపోవటం ఏమిటని వ్యవసాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. యూరియా కొరత ఎందుకు వచ్చిందిఅధికారులే కృత్రిమ కొరతను సృష్టించారా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఏ డి ఏ రంగారావు మాట్లాడుతూ యూరియా కృత్రిమ కొరతను తాము ఏమి సృష్టించేది లేదని వ్యవసాయ సాగులో కృత్రిమ ఎరువులను తగ్గించి నానో యూరియా నానో డీఏపీ వాడాలని ప్రతి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కల్పిస్తున్నామని అలానే సాధ్యమైనంతగా యూరియాని కూడా ఆర్ ఎస్ కే కేంద్రాల ద్వారా అందుబాటులో ఉంచామని ఆయన ఎమ్మెల్యేకు వివరించారు. కానీ కొన్ని మండలాల్లో అసలు యూరియా నిల్వలు లేకపోవడాన్ని గమనించిన ఎమ్మెల్యే మిగతా మండలాల్లో కూడా యూరియా నిల్వలు ఆర్ ఎస్ కే కేంద్రాల్లో ఉండేలా అధికారులు పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ సహకార సంఘాల సెక్రెటరీలు రైతులకు సంబంధించిన రుణాలు ఎరువులు సకాలంలో అందించాలన్నారు. రైతు బాగుంటేనే దేశం, ప్రభుత్వం, నాయకులు, ప్రజలు బాగుంటారన్నారు. కోపరేటివ్ సహకార సంఘాల ఫర్టిలైజర్ లైసెన్సులను రెవిన్యూల్లో ఉంచుకొని రాష్ట్ర మార్క్ ఫెడ్ ద్వారా సహకార సంఘాల్లో అవసరమైనంత మేరకే యూరియా నిల్వలు ఉంచుకునేలా పకడ్బందీగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. యూరియా కొరత పై అధికారులునా దృష్టికి తీసుకువస్తే సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేద్దామనిచెప్పారు. మన తిరువూరు నియోజకవర్గం వ్యవసాయ ఆధారిత ప్రాంతం కాబట్టి రైతులకు మేలు చేసే విధంగా ప్రతి సహకార సొసైటీ అధ్యక్షుల సలహాలు సూచనలను తీసుకొని సెక్రటరీలు రైతులకు అన్ని విధాల ఉపయోగపడే విధంగా పనిచేయాలని సూచించారు. రైతులు సహకార సంఘాల వద్దకు రుణాలు, ఎరువులు, పురుగుమందులు కొరకు వచ్చినప్పుడు వారికి ఇబ్బందులు గురి చేయకుండా సహకరించాలన్నారు. అలానే సహకార సంఘాల రుణాలు ఇచ్చే సమయంలో రైతులకు సివిల్ స్కోర్ ఉండాలి అని ఆంక్షలు పై ఉన్నత స్థాయి కోపరేటివ్ శాఖ అధికారులతో మనందరం మాట్లాడి సమస్యను పరిష్కరించుకుందామన్నారు. అలానే ఉద్యోగరీత్యా సెక్రటరీ పడుతున్న సమస్యలు ఏమైనా ఉన్నాయా అని సెక్రటరీలను అడిగి తెలుసుకుని జీవో నెంబర్ 36 పై రానున్న అసెంబ్లీ సమావేశాల్లో సెక్రటరీలు సమస్యలపై నేను మాట్లాడతానని ఆయన సెక్రటరీలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు భరోతు పిక్లా నాయక్, రాష్ట్ర మాదిగ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వాసం. మునియ్య, ఎన్టీఆర్ జిల్లాటిడిపిఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బి బీమా నాయక్, తెదేపా సీనియర్ నాయకులు గడ్డి కృష్ణారెడ్డి, న్యాయంపల్లి రామకృష్ణ, మండల పార్టీ ఉపాధ్యక్షుడు వేములకొండ సాంబశివరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోగులమూడి రాంప్రసాద్ రెడ్డి, ఎస్ నరసింహారావు, పిఎసిఎస్ అధ్యక్షులు బెజవాడ శంకర్, మతకరాటపు హరిబాబు, టీడీపీ గిరిజన నాయకులు బి గోపిరాజు, వీ డేవిడ్ రాజు పాల్గొన్నారు.

# విజయవంతంగా సూపర్ సిక్స్ పథకాలు అమలు





### ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్

### ప్రతినెలా 1వ తేదీనే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు.

### నియోజకవర్గంలో 42,265 మందికి రూ.18.31కోట్లు

### అర్హులందరికీ పింఛన్లు అందజేత

**రెడ్డిగూడెం, సెప్టెంబర్ 1, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విజయవంతంగా సూపర్ సిక్స్ పథకాల అమలుకు కృషి చేస్తోందని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన రెడ్డిగూడెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ సోమవారం పాల్గొని, పలువురు లబ్ధిదారులకు పింఛన్ సొమ్మును సీఎంఆర్ఎఫ్ చెక్కులను నేరుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ సెప్టెంబర్ మాసానికి సంబంధించి మైలవరం నియోజకవర్గంలో 42,265 మందికి రూ.18,31,06,500 కోట్ల పింఛన్ల సొమ్మును నేడు పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. అర్హులందరికీ ఖచ్చితంగా పింఛన్ సొమ్ము అందజేస్తున్నామని స్పష్టం చేశారు. వికలాంగులకు, కొంతమంది అర్హులకు కూడా పింఛన్లు తీసివేసినట్లు వైసీపీ విషప్రచారం చేస్తోందన్నారు. ప్రభుత్వంపై వైసీపీ కుట్రపూరితంగా విమర్శలు చేస్తూ రాజకీయంగా లబ్ధి పొందడానికి ప్రయత్నిస్తుందన్నారు. రెడ్డిగూడెం మండలంలో 7201 మందికి రూ. 3,07,15,000లు, మైలవరం మండలంలోని 9584 మందికి రూ.4,13,67,000లు, విజయవాడ రూరల్ మండలంలోని 6917 మందికి రూ.3,01,10,500లు, జి.కొండూరు మండలంలోని 8540 మందికి రూ.3,63,90,500లు, ఇబ్రహీంపట్నం మండలంలోని 4774 మందికి రూ.2,13,86,000లు, కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 5249 మందికి రూ.2,31,37,500లు మంజూరైనట్లు పేర్కొన్నారు.తన అపార అనుభవంతో దార్శనికులు, సీఎం చంద్రబాబు ఎన్నికల హామీలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు.ప్రతి నెల ఒకటో తేదీనే క్రమం తప్పకుండా ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేసున్నట్లు వెల్లడించారు. స్త్రీ శక్తి పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని దిగ్విజయంగా అమలు చేస్తున్నారని వెల్లడించారు. ఇచ్చిన ఇచ్చిన మాట ప్రకారం ప్రతి పేద కుటుంబానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు కూడా అందజేస్తున్నారన్నారు.తల్లికి వందనం పేరుతో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి రూ.13 వేల చొప్పున చెల్లించినట్లు పేర్కొన్నారు. కిసాన్-అన్నదాత సుఖీభవ పేరుతో రైతులకు పెట్టుబడి సాయాన్ని మొదటి విడత అందజేసినట్లు వెల్లడించారు. చెప్పిన మాట ప్రకారం మెగా డీఎస్సీ నిర్వహణ ద్వారా దాదాపు 16 వేల మంది నూతన ఉపాధ్యాయుల నియామకాలు పూర్తి కావస్తున్నాయన్నారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నీ పేద, నిరుపేద, మధ్య తరగతి ప్రజలకు ఉపయోగపడేవని తెలిపారు. పేద ప్రజల సంక్షేమంతో పాటు మరో పక్కన రాష్ట్ర అభివృద్ధికి ప్రధాని మోడీ ఆశీస్సులతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారని వెల్లడించారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుతో నిరుద్యోగ యువతకు ఎన్నో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. రాజధాని అమరావతి అభివృద్ధి పనులు కూడా చురుగ్గా జరుగుతున్నాయన్నారు.

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ, సంక్షేమంతో పాటు అభివృద్ధి దిశగా రాష్ట్రంలో పాలన కొనసాగిస్తున్నప్పటికీ విపక్షాలు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు.వైసీపీ నేతల దుష్ప్రచారాన్ని ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులు సమర్థవంతంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన ఆర్థిక సాయాన్ని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ లబ్ధిదారులకు అందజేశారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. వారు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. తాజాగా 29 మందికి రూ.12,25,239 లు మంజూరైనట్లు పేర్కొన్నారు. వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఎన్టీఆర్ వైద్యసేవ పథకం వర్తించని వారికి ఆసుపత్రిలో చేసిన చెల్లించిన సొమ్మును నిబంధనల ప్రకారం రీ ఎంబర్స్ మెంట్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నుండి అర్జీలను స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్న కలెక్టర్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రజల నుండి అందే మీకోసం అర్జీలను పరిష్కరిస్తేనే పరిష్కారం అయినట్లు ఆన్లైన్లో చూపాలని లేనిపక్షంలో అలా చూపరాదని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, శిక్షణలో ఉన్న కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, అదనపు ఎస్పీ సత్యనారాయణ, మెప్మా పీడీ సాయిబాబు, కేఆర్ఆర్సి ఎస్డిసి శ్రీదేవి, ఆర్డిఓ స్వాతిలతో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించి వారి సమస్యలను ఎంతో ఓపికగా అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులను పిలిపించి సకాలంలో పరిష్కరించాలని సూచించారు.ఆ ప్రకారం కలెక్టరేట్లో మొత్తం 139 అర్జీలు స్వీకరించారు. అందులో కొన్నింటి వివరాలు ఇలా ఉన్నాయి.మచిలీపట్నం కార్పొరేషన్ పరిధిలో గతంలో ఉన్న రోడ్డు మార్జిన్ల లోని ఆక్రమణలనుతొలగించిన తర్వాత డ్రైనేజీ, దాని వెనుక ఉన్న ఖాళీ స్థలం ఆక్రమించుకొని తోపుడుబండ్ల వారు వ్యాపారాలు చేస్తున్నారని ట్రాఫిక్కు అంతరాయం కలుగుతుందని, ఎత్తు ఫ్లోరింగ్ చేయడం వల్ల ఇళ్లల్లో కురిసిన వర్షపు నీరు కూడా రోడ్డుపైకి వస్తుందని, రోడ్డు మార్జిన్ ఆక్రమణలను తొలగించి ప్రజా రవాణాకు అంతరాయం కలగకుండా చేయాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి మురళీకృష్ణ ఫిర్యాదు చేస్తూ అర్జీ అందజేశారు. మచిలీపట్నానికి చెందిన విశ్రాంత టెలికా ఉద్యోగులు పి నాగ శంకర్రావు మరి కొంతమంది అర్జీ అందజేస్తూ తమకు సంబంధించిన రీ సర్వే నంబర్ 316 బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కోఆపరేటివ్ సొసైటీ కి చెందిన 25.1.1990లో 3 ఎకరాల స్థలమును 29 పాట్లుగా విభజించి టెలికాం ఉద్యోగులకు అమ్మడం జరిగిందని, ఆ లేఔట్లో కొంత స్థలము సరిహద్దుల్లో ఉన్న గ్రీన్ సిటీ వారు వెంచర్ నిర్మాణం చేసి ఆక్రమించారని ఫిర్యాదు చేస్తూ తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ అందజేశారు. పోరంకి విష్ణుపురం కాలనీకి చెందిన ఆర్ లలిత తాను అద్దె ఇంటిలో ఉంటున్నానని, తన కుమార్తె అఖిల 8 వ తరగతి, కుమారుడు అనంత శ్రీకర్ 7 వ తరగతి చదువుతున్నారని, తన అత్త పింఛను వలన తల్లికి వందనం పథకం ఆపేశారని, హౌస్ హోల్డ్ మ్యాప్లో తమను తమ అత్త కుటుంబంతో కలిపి చూపినందున ఈ పథకానికి అనర్హులని చెబుతున్నారని, ఆమె ఆదాయంతో తమకు సంబంధం లేదని, తమ సమస్యను పరిష్కరించి తల్లికి వందనం మంజూరు చేయాలని కోరుతూ అర్జీ అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చే మీకోసం అర్జీలను ఏ విధంగా పరిష్కరించాలో ఇదివరకే చాలా స్పష్టంగా క్షుణ్ణంగా అందరికీ అర్థమయ్యే రీతిలో వివరించడం జరిగిందన్నారు. ఇదే విధంగా ప్రతి జిల్లా అధికారి క్షేత్రస్థాయిలో వారి సిబ్బందికి శిక్షణ ఇచ్చి ధ్రువీకరణ పత్రం పంపాలని సూచించామన్నారు. అయినప్పటికీ కొందరు అధికారులు నిర్లక్ష్యంగా అర్జీలను పరిష్కరించడం సహించరానిదన్నారు. ప్రజలు ప్రయోజనం పొందకపోయినా పొందినట్లు చూపడం సరైనది కాదని స్పష్టం చేశారు. ప్రజల సమస్యను లేదా ఆర్థిక ప్రయోజనాన్ని పరిష్కరించిన లేదా మంజూరు చేస్తేనే ప్రయోజనం పొందినట్లుగా చూపాలన్నారు.ఇంకా ప్రయోజనం పొందకపోయినట్లయితే ప్రయోజనం త్వరలో పొందుతారని స్పష్టంగా పేర్కొనాలన్నారు. మీకోసం సమావేశానికి సిపిడిసిఎల్ ఎస్.ఈ. గైర్హాజరవ్వడంతో జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. వివిధ ప్రభుత్వ శాఖల మండల స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో జరిగే మీకోసం కార్యక్రమంలో తప్పనిసరిగా హాజరుకావాలని ఎవరైనా రాకుంటే వారి వివరాలు వచ్చే వారం నుండి సమీక్షించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో 10 మంది ఉద్యోగులకు మించి పని చేస్తూ ఉంటే అక్కడ తప్పనిసరిగా మహిళల వేధింపు నివారణ చట్టం కింద అంతర్గత కమిటీ ఏర్పాటు చేయాలని, ఇంకా జిల్లాలో 27 ప్రభుత్వ శాఖలలో వెంటనే వారి కార్యాలయాల్లో కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే జిల్లాలోని పరిశ్రమలు, ప్రైవేటు సంస్థల్లో కూడా ఇదే విధంగా అంతర్గత కమిటీలను ఏర్పాటు చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి శివప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్, ఆర్ అండ్ బి ఈఈ లు నటరాజు, లోకేష్,డీఈఓ పివిజె రామారావు, డి.ఎస్.ఓ మోహన్ బాబు, పౌరసరఫరాల సంస్థ డిఎం శివరాం ప్రసాదు, జడ్పీ డిప్యూటీ సీఈఓ ఆనంద్ కుమార్, డిపిఓ జే.అరుణ, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, మార్కెటింగ్ ఏడి నిత్యానందం, జిల్లా మత్స్యశాఖ అధికారి అయ్యా నాగరాజా, ఐ సి డి ఎస్ పి డి ఎం.ఎన్.రాణి, సర్వే భూ రికార్డుల ఏడి జోషిలా, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో గోపు సత్యనారాయణ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బందరు రూరల్ మండలం కానూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో కృష్ణాజిల్లా రైతు అధ్యక్షులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ పాల్గొని, ఇంటింటికి తిరిగి లబ్ధిదా రులకు పింఛన్లు అందజేశారు.ఈ సందర్భంగా గోపు సత్యనారాయణ మాట్లాడుతూ,ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వం ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న ఎన్టీఆ ర్ భరోసా పింఛన్లు పథకం వృద్ధులు, వికలాంగులు, విధవలు, పేద వర్గాలకు ఆశీర్వాదంగా మారింది. ప్రతి నెల మొదటి తేదీన పింఛన్లు లబ్ధిదారులకు నేరుగా ఇంటి ఇంటికి వెళ్లి అందజేయడం జరుగుతుంది. వృద్ధాప్యంలో ఆదా య వనరు లేని వారికి ఈ పథకం ఆర్థిక భరోసా కలిగిస్తోంది. రాష్ట్రవ్యా ప్తంగా లక్షలాది కుటుంబాలకు ఇది జీవన భద్రతను కలిగిస్తోంది. పేద ప్రజల కు ఆర్థిక భారం తగ్గి,గౌరవప్రదమైన జీవనా నికి ఈ పథకం తోడ్పడు తోంది. ఇప్పటివరకు ఏ ఒక్క లబ్ధిదారుడి పెన్షన్ కూడా తొలగించ లేదు మా కూటమి ప్రభుత్వం. ఎవరి పెన్షన్ ఏ పరిస్థితుల్లోనూ తీసివేయడం జరగదు. ఎవరికీ ఏ కేటగిరీ ఉంటే ఆ కేటగిరిలో పెన్షన్ అందజేస్తాం. అసలు పెన్షన్లపై వైసి పి మాట్లాడడం అంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు అవుతుంది. వైసిపి శవా రాజ కీయాల చేస్తూ తన రాజకీయ ప్రయోజనం కోసం చాలామంది పెన్షన్లు రద్దు చేశారు. ఈ కార్యక్రమం పంచాయతీ సెక్రటరీ వెంకటేశ్వరరావు, పీత రాము, దేవి బ్రహ్మయ్య, తిరుమల శెట్టి పిచ్చియ్య, పెదసింగు నరసింహా రావు, కొక్కిలిగడ్డ గోవిందు రాజులు, గోకపై విజయ్ కుమార్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# పి ఫోర్ని నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ మరింత వేగవంతం చేయాలి....



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో పి ఫోర్ కార్యక్రమాన్ని నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి ఛాంబర్ లో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, శిక్షణలో ఉన్న కలెక్టర్ ఫర్హీన్ జాహిద్ తో కలిసి పి ఫోర్ (ప్రభుత్వ ప్రైవేటు ప్రజల భాగస్వామ్యం కార్యక్రమం పురోగతిపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేదరికం లేని సమాజమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పి ఫోర్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. జిల్లాలో 78,670 కుటుంబాలను బంగారు కుటుంబాలుగా గుర్తించడం జరిగిందన్నారు. ఇందులో అత్యధికంగా పెడన నియోజకవర్గంలో 12,661 కుటుంబాలను గుర్తించగా అత్యల్పంగా పెనమలూరు నియోజకవర్గంలో 8,813 బంగారు కుటుంబాలను గుర్తించామన్నారు.అందులో 47, 876 బంగారు కుటుంబాలను 4,286 మార్గదర్శిలకు అనుసంధానం చేసి దత్తత ఇవ్వడం జరిగిందన్నారు.జిల్లాకు చెందిన ధనికులు, ప్రముఖులు, దాతృత్వము, మానవత్వం కలిగిన వ్యక్తులు స్థానికంగా గాని, ఇతర దేశాలలో గాని, ఇతర రాష్ట్రాల్లో గాని, ఇతర ప్రాంతాల్లో గాని ఎక్కడ ఉన్న వారి వివరాలను సేకరించి పి ఫోర్ కార్యక్రమం వివరించి వారు స్వచ్ఛందంగా మార్గదర్శులుగా చేరేందుకు చొరవ చూపాలన్నారు. బంగారు కుటుంబాలను మార్గదర్శి లకు అనుసంధానంచేసే ప్రక్రియ మరింత వేగవంతం చేయాలన్నారు.ఈ సమావేశంలో నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనందకుమార్, మెప్మా పిడి సాయిబాబు, డ్వామా పిడి శివప్రసాద్, పశుసంవర్ధక శాఖ అధికారి చిన్న నరసింహులు, మార్క్ఫెడ్ డిఎం మురళీకిషోర్, మార్కెటింగ్ ఏడి నిత్యానందం, యువ నిపుణులు పాల్గొన్నారు.

## వినాయకుని పందిరి వద్ద ప్రత్యేక పూజలు



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండలం మంటాడ గ్రామంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక పందిరి వద్ద సోమవారం పామర్రు శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ పూజా కార్యక్రమాలు నిర్వహించిన అర్చకులు కుమార్ రాజాను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీరమ్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు మోటేపల్లి బ్రహ్మేశ్వరరావు, పండలనేని రమణ, గంగిరెడ్డి రాము, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు, మొవ్వ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సనకా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు ఎల్లవేళలా పోలీస్ శాఖ అండగా ఉంటుంది



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజల యొక్క సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలనే సదుద్దేశంతో తలపెట్టిన “మీకోసం” కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు, నిర్వహించి, ఫిర్యాదు దారులు వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు. సోమవారం మీకోసం కార్యక్రమంలో ఫిర్యాదు చేయడానికి వచ్చే ఫిర్యాదుదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పటిష్ట చర్యలు తీసుకోవడం జరిగింది. నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులకు పోలీస్ సిబ్బంది తమ చేయి అందించి నడిపించుకొని తీసుకు వచ్చారు.సోమవారం మీకోసం కార్యక్రమానికి మొత్తం 39 ఫిర్యాదులు వచ్చాయి. పోలీస్ కార్యాలయానికి వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం వచ్చిన ఫిర్యాదు దారుల నుండి ఎస్పీ అర్జీలను స్వీకరించి,వారితో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్య యొక్క పూర్వాపరాలను తెలుసుకున్నారు.సంబంధిత పోలీస్ అధికారులను సత్వరంగా పరిష్కరించ వలసిందిగా తగు ఆదేశాలను జారీ చేసారు. వాటి యొక్క తీవ్రత ఆధారంగా వెంటనే విచారణ జరిపించి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చేసేలా చర్యలు చేపట్టమని అడిషనల్ ఎస్పీ తెలియజేశారు.



## కలెక్టర్ని మర్యాదపూర్వకంగా కలిసిన ఇంచార్జ్ డిఎంహెచ్ఓ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సోమవారం కలెక్టరేట్ లోని చాంబర్లో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీని మర్యాదపూర్వకంగా కలిసిన ఇంచార్జ్ డిఎంహెచ్ఓ అంబటి వెంకట్రావు

## డాక్టర్ శర్మిష్టను సత్కరించిన జిల్లా కలెక్టర్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పదవీ విరమణ చేసిన డిఎంహెచ్ఓ డాక్టర్ శర్మిష్ట తన పదవీకాలంలో అందించిన వైద్య సేవలను గుర్తు చేస్తూ సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ నందు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ , జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ,డీ ఆర్ ఓ కే చంద్రశేఖర్ రావు,జిల్లా అధికారులు శాలువలతో ఘనంగా సత్కరించారు.

## వృద్ధులకు భరోసా ఎన్టీఆర్ పింఛన్



**పెడన, మేజర్ న్యూస్ :** ప్రతినెలా ఒకటో తారీకు కల్లా రాష్ట్రంలో ఉండే వృద్ధులకు భరోసా కలిగించే పింఛన్ ఎన్టీఆర్ పింఛన్ కానీ నియోజవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు మండలం నందమూరు గ్రామంలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ ను సోమవారం ఉదయం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లబ్ధిదారులతో, పాటు స్థానిక ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నామన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ కి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో పెన్షన్ లబ్ధిదారులకు ఒకటో తేదీ కల్లా నగదు అందిస్తున్నాం కేవలం అనర్హుల తొలగింపు ప్రక్రియ మాత్రమే నిర్వహిస్తున్నామని అసత్యాలు నమ్మవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు, గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పించను పంపిణీ

**కోడూరు మేజర్ న్యూస్ :** అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి కూటమి ప్రభుత్వం పింఛను అందిస్తుందని కోడూరు మండలం టీడీపీ అధ్యక్షులు బండే శ్రీనివాస రావు అన్నారు. సోమవారం కోడూరు మండల పరిధిలో పెన్షన్ దారుల నివాసాలకు వెళ్లి దివ్యాంగులకు, పక్షవాత బాధితులకు, వృద్ధులకు పింఛన్ల పంపిణీ చేశారు. కొత్తగా 7,872 మందికి.4 వేలు చొప్పున స్పౌజ్ పింఛన్లకు 3,15 కోట్లు నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు సచివాలయ సిబ్బంది, బూత్ కన్వీనర్లు,యూనిట్ క్లస్టర్లు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు ఆర్థిక భరోసా



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల ఆర్థిక అవసరాలకు భరోసాగా నిలుస్తోందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. మైలవరంలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ సోమవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ మైలవరం మండలంలోని 37 మందికి రూ.14,14,111లు తాజాగా మంజూరయ్యాయని పేర్కొన్నారు.చెక్కులను, సీఎం చంద్రబాబు సందేశ పత్రాలను అందచేసిన అనంతరం లబ్ధిదారులతో మాట్లాడుతూ వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఎటువంటి రాజకీయాలకు తావు లేకుండా ఆపదలో ఉన్న వారికి సీఎంఆర్ఎఫ్ మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## దివి సీమ గాంధీ కృష్ణారావు శత జయంతి వేడుకలు



**నాగాయలంక సెప్టెంబర్ 1 మేజర్ న్యూస్ :** దీవి సీమ గాంధీ శత జయంతి వేడుకలు నాగాయలంక గ్రామంలో 29వ రోజు నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో మండలి వెంకటకృష్ణారావు శిరిడి సాయిబాబా షిరిడి సాయిబాబా దేవాలయ సమీపంలోని విగ్రహానికి కమిటీ సభ్యులు పూలమాలవేసి నివాళి అర్పించారు. డివి సీమ వన నిర్మాత తెలుగు జాతీయ రత్నం స్వర్గీయ మండల వెంకటకృష్ణా రావు శత జయంతి వేటుకుల సందర్భంగా నిర్వహణ కమిటీ సభ్యులు ఘనముగా నివాళులు అర్పించి ఆయన ఆశయాలు అనుకూలంగా ప్రతి ఒక్కరు కృషి చేయవలెనని తెలియపరచి, వారి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఒక్కరి హృదయాలలో నిలచి పోయేలాగా చేసిన వంటి మహాను భావుడిని మరిచి పోలేక పోతున్నామని మండలి అభిమానులు, మెండు. లక్ష్మణరావు బ్రెం కుల పి ఎ సిఎస్ అధ్యక్షులు తోట శ్రీనివాసరావు, జనసేన ఆంధ్ర సెంట్రల్ జోన్ సభ్యులు బండ్రెడ్డి మల్లికార్జున్ ఏఎంసీ డైరెక్టర్ ఉప్పల ప్రసాద్ నాగాయలంక పిఎసిఎస్ సభ్యులు తాడేపల్లి వెంకట పాపారావు, అర్జున్‌రావు బాబురావు బిజెపి అధ్యక్షుడు శివాజీ జన సైనికుడు రత్నారావు, కొండలు, మురళి, శివరావు, షేక్ జానీ, బుజ్జి, సతీష్ కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు.

## మృతుని కుటుంబానికి చేయూత టిడిపి నేతలు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఆత్కూరు గ్రామం మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు జి కొండూరు మండలం ఆత్కూరు తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షులు ఈమని శ్రీనివాసరావు, నాయకత్వ స్ఫూర్తిఈమని మురళీ కృష్ణ (పీఏసీఎస్ అధ్యక్షులు చెవుటూరు)సహకారం తో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయ కుడు మృతుడు ఎస్సీ (మాల),కుటుంబానికి చెందిన కూరపాటి వెంకటేశ్వ రరావు సోమవారం ఉదయం మృతి చెందాడు. వారి కుటుంబానికి,5000. రూపాయలు ఆర్థిక సహాయాన్ని తెలుగుదేశం గ్రామ పార్టీ నాయకులు అం దజేశారు.కాగా మృతుని కుటుంబానికి జి కొండూరు మండలం ఆత్కూరు గ్రామ పార్టీ అధ్యక్షులు ఈమనిశ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు మెండెం వెంక టేశ్వరరావు, బద్రి వెంకటేశ్వరరావు, మాజీ గ్రామ సర్పంచ్, గొల్లపూడి రాము, మాజీ ఉప సర్పంచ్, ఉమ్మడి ఏడుకొండలు, మాజీ తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు, మెండెం చినబాబు, గ్రామ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# చంద్రబాబుని చూసి జగన్మోహన్ రెడ్డి తన వైఖరిని మార్చుకోవాలి

### ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ



**గన్నవరం, సెప్టెంబర్ 01, మేజర్ న్యూస్ :** అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా క్రమం తప్పకుండా అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతూ ప్రజా సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తున్న చంద్రబాబు నాయుడుని చూసి జగన్మోహన్ రెడ్డి తన వైఖరి ని మార్చుకోవాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హితవు పలికారు. విజయవాడ రూరల్ మండలం నిడమానూరు గ్రామంలో సోమవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. నెహ్రూ నగర్ లో కోటి రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన సిమెంటు రహదారి, సీసీ డ్రైన్లను మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావుతో కలసి యార్లగడ్డ ప్రారంభించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ మొదటిసారి ముఖ్యమంత్రి పదవిని స్వీకరించి 30 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా చంద్రబాబు నాయుడుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రిగా 15 సంవత్సరాలపాటు పనిచేసిన చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో సైతం 15 ఏళ్ల పాటు క్రమం తప్పకుండా అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారని గుర్తు చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారపార్టీ ఎమ్మెల్యేల అవమానాలను సైతం భరిస్తూ ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి ప్రజల పక్షాన నిలబడ్డారని వివరించారు. అధికారంలో ఉన్నప్పుడు అహంకారంతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిన జగన్మోహన్ రెడ్డి వై నాట్ 175 అంటూ మితిమీరిన ఆత్మవిశ్వాసంతో ప్రగల్భాలు పలకగా ఆయన పాలనతో విసుగెత్తిపోయిన ప్రజలు 11 సీట్లకే పరిమితం చేశారని విమర్శించారు. వైసీపీ నుంచి 11 మంది ఎమ్మెల్యేలను ప్రజలు గెలిపిస్తే వారంతా అసెంబ్లీకి రాకుండా ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఈనెల 18వ తేదీ నుంచి జరుగనున్న అసెంబ్లీ సమావేశాలకు జగన్ మోహన్ రెడ్డితో పాటు వైసీపీ ఎమ్మెల్యేలు అందరు హాజరు కావాలని యార్లగడ్డ కోరారు. అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలను ప్రస్తావించాలని ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు సూచించారు. అసెంబ్లీకి రాని మాజీ ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో మిగిలిపోతారేమోనని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పరిపాలన దక్షతతో రాష్ట్రంలో సంపద సృష్టించడం ద్వారా సంక్షేమ పథకాల అమలు చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు నడిపిస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర బడ్జెట్ రూ. 35 వేల కోట్లు ఉన్నప్పుడు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు అంకురార్పణ చేసిన చంద్రబాబు ఇప్పుడు బడ్జెట్ 3.60లక్షలకోట్లుకు చేర్చి రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని పేర్కొన్నారు. గత ఏడాది విజయవాడ సింగ్ నగర్ లో బుడమేరు వరదలు వచ్చినప్పుడు టిడిపి ఎమ్మెల్యేలు అందరూ వరద సహాయ చర్యలు పాల్గొంటే వైసీపీ నుంచి ఎమ్మెల్యే గా పోటీ చేసిన ఒక్కరు కూడా కనీసం ప్రజలను పలకరించిన పాపాన పోలేదని ధ్వజమెత్తారు. పది రోజులు పాటు ఎమ్మెల్యేలు అందరూ వరద సహాయ చర్యలలో పాల్గొన్నారని ఆనాటి దినపత్రికలు మీడియా చానల్స్ చూస్తే విషయం అవగతమవుతుందని తెలిపారు. అధికారం పోవడంతో వైసిపి నాయకులు ఆకులు చావాకులు పేలుతున్నారని వారు నోటిని అదుపులో పెట్టుకోకపోతే ఈసారి సింగల్ డిజిట్ కే పరిమితం కాక తప్పదని ఈ సందర్భంగా యార్లగడ్డ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసయ్య, మండల టిడిపి అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, గూడపాటి తులసి మోహన్, దయ్యాల రాజేశ్వరరావు టిడిపి నాయకులు చిరుమామిళ్ల సూర్యం, ఆళ్ల గోపాలకృష్ణ, మూల్పూరి సాయి కళ్యాణి, బండి వెంకట్రావు, మానేపూడి సాంబశివరావు, యోగేంద్ర, మాదల నాని బాబు, గండికోట సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయండి



**పామర్రు మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఎన్నికల ముందు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఈ నెల 15న రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడుతున్నట్లు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి. గోపాలరావు తెలిపారు. పామర్రులోని సిఐటియు కార్యాలయంలో ఆయన భవన నిర్మాణ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడలోని లేబర్ కమిషన్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమంలో ప్రతి ఒక్క భవన కార్మికుడు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 25 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు ఉండగా వారిలో 18 లక్షల మంది బిల్డింగ్ వర్కర్స్ సంక్షేమ బోర్డులో తమ పేర్లను నమోదు చేసుకున్నారని తెలిపారు. అనేక రాష్ట్రాల్లో భవన నిర్మాణ కార్మికులకు కొన్ని సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ లో కూడా ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న సమయంలోనూ, రాష్ట్రం విడిపోయాక కూడా కొంతకాలం పాటు కార్మికులకు పలు సంక్షేమ పథకాలు అమలయ్యాయని తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నుండి అందుతున్న పథకాలు నిలుపుదల చేస్తూ మెమో 1214 జారీ చేశారన్నారు. దీంతో సంక్షేమ బోర్డులో నిధులు ఉన్నప్పటికీ నిర్మాణ కార్మికులకు అందిస్తున్న పథకాలు నిలిచిపోయాయని తెలిపారు. దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో సంక్షేమ బోర్డులో మన రాష్ట్రం కన్నా తక్కువ నిధులు ఉన్నప్పటికీ పలు సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. మన రాష్ట్రంలో కూడా ఈ సంక్షేమ పథకాలను తిరిగి అమలు చేసే విధంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి వేము పెదబాబు, మండల అధ్యక్షులు చొప్పకట్ల రమేష్, జిల్లా నాయకులు సంషద్ ఆలీ, యర్రంశెట్టి ప్రసాద్, కాలిచర్ల రఘు, ఇంటి రాజు, మత్తి పాండురంగారావు, ముళ్ళపూడి జ్యోతిబసు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు దృఢ సంకల్పం ముందు వైసీపీ కుయుక్తులు పారవు



**జి కొండూరు మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు దృఢ సంకల్పం ముందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుయుక్తులు ఏమీ పారవని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా తొలిసారి పదవి బాధ్యతలు చేపట్టి 30 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా మైలవరంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ సోమవారం మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ముందుగా సీఎం చంద్రబాబుకి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. విజన్ 2020 ప్రణాళికతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సీఎం చంద్రబాబు అప్పట్లో అభివృద్ధికి బీజం వేశారని కొనియాడారు.నేడు అదే స్ఫూర్తితో విజన్ 2047 ప్రణాళికలతో విభజిత ఏపీ అభివృద్ధికి దార్శనికుడు చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు.సీఎం పదవి చేపట్టి 30 ఏళ్ళు పూర్తి అయినా, ఆయన 18 ఏళ్ల పాటు సీఎంగా పాలించి, ఎన్నో సేవలు అందించారని పేర్కొన్నారు.ఆయన సేవలు తెలుగు రాష్ట్రాలకు ప్రామాణికంగా నిలిచినట్లు వెల్లడించారు. హైటెక్ సిటీ, ఔటర్ రింగ్ రోడ్డు, ప్రైవేటు రంగంలో తొలిసారి శంషాబాద్ ఎయిర్ పోర్టు, జన్మభూమి, క్లీన్ అండ్ గ్రీన్ ఇలా ఎన్నో విన్నూత కార్యక్రమాలను అమలు చేశారని అన్నారు.74 ఏళ్ల వయసులో కూడా నవయువకుని వలె రాష్ట్రమంతా పర్యటిస్తూ ఎంతో శ్రమిస్తున్నారని అన్నారు. అన్ని వర్గాల ప్రజల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఎన్నో చర్యలు చేపడుతున్నారన్నారు.విద్యుత్తు రంగంలో ఎన్నో సంస్కరణలను సీఎం చంద్రబాబు అమలు చేశారన్నారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు ఆయన సంస్కరణలను అమలు చేయలేదన్నారు. లేకుంటే విద్యుత్ రంగంలో అగ్రగామిగా నిలబడేదన్నారు. 2014-19 మధ్యకాలంలో కూడా సోలార్ ఎనర్జీని ప్రోత్సహించారని అన్నారు. ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేశారని అన్నారు. డిజిటల్ గవర్నెన్స్ అమలు చేసి, డిజిటల్ కరెన్సీ లావాదేవీలు జరిగే విధంగా చర్యలు తీసుకున్నారని అన్నారు.కొన్ని విషయాల్లో కేంద్ర ప్రభుత్వానికి కూడా సీఎం చంద్రబాబు మార్గదర్శకంగా నిలుస్తూ ఎన్నో సలహాలు, సూచనలు అందించారన్నారు.నవ్యాంధ్రప్రదేశ్ లో అమరావతి అభివృద్ధి, పోలవరం నిర్మాణం, తదితర ప్రాజెక్టుల ఏర్పాటుతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరిచేందుకు కృషి చేస్తున్నారన్నారు.మన రాష్ట్రంలో యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రధాని మోడీ ఆశీస్సులుతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సారథ్యంలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసున్నట్లు పేర్కొన్నారు.గత ఏడాది ఏ సమయంలో బుడమేరకు విపరీతంగా వరదలు వచ్చిన సందర్భంలో కూడా సీఎం చంద్రబాబు ప్రజలకు అండగా నిలబడి వారికి స్ఫూర్తిదాయక సేవలు అందించారని పేర్కొన్నారు. మైలవరం నియోజకవర్గంలో చెరువులు, కట్టలు, వాగుల అభివృద్ధికి కూడా రూ.45 కోట్లు మంజూరు చేశారని, ఎన్ఆర్ఈజీఎస్ కింద సిమెంట్ రోడ్ల నిర్మాణానికి రూ.28 కోట్లు మంజూరు చేశారన్నారు. ప్రధాన రహదారుల అభివృద్ధికి కూడా నిధులు మంజూరు అవుతాయని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ అన్నారు.

# వర్షపు నీరు నిల్వ ఉండకుండా శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేయండి





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** వర్షపు నీరు నిల్వ ఉండకుండా శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చెయ్యాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. సోమవారం ఉదయం తన పర్యటనలో భాగంగా యం జి రోడ్, ఈట్ స్ట్రీట్, ఈనాడు, బెంజ్ సర్కిల్, పినమనేని పాలీ క్లినిక్ రోడ్, గుణదల ఈఎస్ఐ హాస్పిటల్ రోడ్, మాచవరం ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ వర్షపు నీరు రోడ్డుమీద నిల్వ ఉండకుండా శాశ్వతమైన పరిష్కారాలకు ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గుణదల ఈఎస్ఐ హాస్పిటల్ వద్ద పుల్లేటి కాలువ ప్రవహించే దారిలో ఉన్న అడ్డంకులను తొలగించినందుకు ఈఎస్ఐ హాస్పిటల్ వద్ద చిన్నపాటి వర్షానికి నిల్వ ఉండే నీరు, ఈఎస్ఐ హాస్పిటల్ వద్ద ఉదయం లేక పోవటం గమనించి, నగరంలో రోడ్లపై వర్షపు నీటి నిల్వ ఉన్న ప్రాంతాలకు ఇటువంటి శాశ్వత పరిష్కారాలకు ప్రణాళికను సిద్ధం చెయ్యాలని, కమిషనర్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా కృష్ణానది పక్కనే ఉన్న, వన్ టౌన్ లో– బ్రిడ్జ్ వద్ద వర్షపు నీరు నిల్వ ఉండడానికి గల ముఖ్య కారణాలేంటి వంటి వాటిపై విశ్లేషించి, పక్క ప్రణాళికను సిద్ధం చేసి వర్షపు నీటి నిలవలు రోడ్డుపైన ఉండకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈట్ స్ట్రీట్ వద్ద వర్షపు నీరు నిల్వ ఉండటం గమనించి, దానికి గల కారణాలను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ని అడిగారు. కలవలో పూడికల నిండి పోవడం వలన, మీరు నిల్వ ఉందని అధికారులు కమిషనర్‌కి తెలపగా, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని, ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని అధికారులను ఆదేశించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మా న్యూసెన్ రెస్పాన్స్ టీం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ వర్షపు నీటి నిల్వ లను ఎప్పటికప్పుడు తొలగించాలని, అధికారులు టీంలను పర్యవేక్షిస్తుండా లని, సిబ్బంది అధికారులు మొత్తం ఫీల్డ్‌లో ఉండి ప్రజలకి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులని ఆదేశించారు. కృష్ణలంక బసవతారక నగర్ వద్ద నీళ్లు నిల్వ ఉన్నాయని తమకు సమాచారం అం దిందని, అక్కడ నీరు నిల్వ ఉండటానికి గల కారణాలేంటి పంపింగ్ మోటర్లు ఎందుకు పంప్ చేయడం లేదని అడిగారు. ఉన్న పది మోటర్లలో 9 మోటర్లు పంప్ చేస్తున్నాయని, ఒక మోటర్ మాత్రమే మరమ్మతులో ఉన్నాయని అధికారులు తెలిపారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎటువంటి మరమ్మతులు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదేనని అధికారులు అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ అగ్రహించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్. శ్రీనాథ్ రెడ్డి అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

## మంజులూరులో ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ పెన్షన్లు పంపిణీ

**బంటుమిల్లి మేజర్ న్యూస్:** బంటుమిల్లి మండలం ముంజులూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా లబ్ధిదారులకు పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ సోమవారం పింఛన్ డబ్బులు అందజేశారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లిన ఎమ్మెల్యే పింఛన్ నగదును స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాటామంతీ పంచుకున్నారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా స్థానిక ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెన్షన్ లబ్ధిదారులకు ఒకటో తేదీన నగదు అందిస్తున్నమని కేవలం అనర్హుల తొలగింపు ప్రక్రియ మాత్రమే నిర్వహిస్తున్నామని, అసత్యాలు నమ్మవద్దని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. మండల అధ్యక్షులు కూనపరెడ్డి వీరబాబు, డి.సీ. చైర్మన్ బొర్రా కాశీవిశ్వేశ్వరరావు, మల్లేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూపతి రమేష్ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నెల 1వ తేదీన ఇంటి ముందుకు ప్రభుత్వ భరోసా

**ఇబ్రహీంపట్నం :** కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపట్నం లో సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ జరిగినది. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టి బాబు, ఇబ్రహీంపట్నం సహకార పరపతి సంఘ చైర్ పర్సన్ కోయా నెహ్రూ పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో 22వ వార్డు డాక్టర్ దాసు కోటేశ్వరరావు 24వ వార్డు పులి దాస్ బెనర్జీ కూచిపూడి దిలీప్, మాబు సుభాని సచివాలయ సిబ్బంది అంగనవాడి టీచర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

## పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

అవనిగడ్డ, మేజర్ న్యూస్ : వేకువజాము నుండే ఎన్టీఆర్ భరోసా పథకం లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు ప్రారంభించారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావులు ఇంటింటికి వెళ్లి దివ్యాంగులు, పక్షవాత బాధితులు, వితంతువులు, వృద్ధులకు పెన్షన్లు అందజేశారు. కార్యక్రమంలో యువనాయకులు మండలి వెంకట్రామ్, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు మత్తి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, పంచాయతీ ఈఓ తోట శ్రీనివాసరావు, కూటమి నాయకులు బండే రాఘవ, ఘంటసాల కన్నయ్య, పర్చూరి దుర్గాప్రసాద్, కర్రా సుధాకర్, మేడికొండ విజయ్, కంచర్ల ఆనంద్, ముళ్ళపూడి శ్రీను, మైలా హరిబాబు, ఆయా గ్రామ సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వృక్షాబంధన్ కార్యక్రమం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ప్రకృతి వందనం లో భాగంగా కృష్ణాజిల్లా పర్యావరణ సంయోజన్, ఆరోగ్య భారతి ఆధ్వర్యం లో వృక్షాబంధన్ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక చవితి మండపాల వద్ద భక్తుల చేత, వివిధ వసతి గృహములలో గల విద్యార్థినీ విద్యార్థులచే వృక్షా బంధనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆరోగ్య భారతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ విష్ణు ప్రసాద్,జిల్లా పర్యావరణ ప్రముఖ్ వంగర శేషగిరి రావు, బీజేపీ కో కన్వీనర్ వెంకట గిరి పాల్గొన్నారు.

## పులిగడ్డలో జంగిల్ క్లియరెన్స్

**అవనిగడ్డ మేజర్ న్యూస్** మండల పరిధిలోని పులిగడ్డ ప్రధాన రహదారుల జంగిల్ క్లియరెన్స్ కార్యక్రమం నిర్వహించినట్లు సర్పంచ్ డాక్టర్ దాసరి విజయ్ కుమార్ తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలో మెయిన్ రోడ్డుకు ఇరుపక్కల పిచ్చి మొక్కలు పెరిగిపోయి మూసుకుపోవడం వలన వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్రమంలో పంచాయతీ కార్యదర్శి బి అనిత తో కలిసి జెసిబి ద్వారా రహదారి వెంబడి ఉన్న పిచ్చి చెట్లు తొలగించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు పలువురు గ్రామస్తులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## నాయకుని పై అభిమానంతో మౌలిక వసతులు



**నాగాయలంక సెప్టెంబర్ 1 మేజర్ న్యూస్ :** నాగాయలంక మండలం టి. కొత్తపాలెం గ్రామపంచాయతీ పరిధిలో అభిమాన నాయకుని పుట్టినరోజు వేడుక సందర్భముగా గతంలో పుట్టినరోజు వేడుకలకు ఫ్లెక్సీలు బ్యానర్లు కేకులు గాలిపటాలు, పటాకులు ఎగిరి పోయే ప్లాస్టిక్ వ్యర్థా లు ఎక్కువగా గుర్తొచ్చేవి కానీ నాగాయలంక మండలంలో టీ. కొత్తపాలెం పంచాయతీ కార్యదర్శి, ఆది అశోక్ చూపిన మార్గం మాత్రం భిన్నముగా ఉంది. రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినని బరస్కరించుకొని ఆ గ్రామ పంచాయితీ గ్రామ సేవ అని కొత్త కాన్సెప్ట్ను ప్రవేశపెట్టింది సాధార ణంగా జరిగే ఆర్భాటాలకు బదులుగా గ్రామ యువతీతో మాట్లాడి వారిని ఒప్పించి ఆ ఖర్చుతోనే గ్రామానికి అవసరమైన పనులు చేయించారు తాగునీటి ఫిల్టర్ బెడ్లు బాగు చేసి సిమెంట్ బల్లలు చేతి పంపులు నీటి మోటార్లు వంటి ప్రజల అవసరాలకు అనుగుణముగా తీర్చారు. ముఖ్యంగా యువతలో ఉన్న అభిమానం ఆరాధనను అభివృద్ధి దిశగా మళ్ళించడం ఒక పెద్ద ప్రయోగం అని చెప్పాలి. ఈ ఆలోచనలో మరో విశేషం ఉంది గ్రామం లో వ్యాపారులు తమ ప్రచారం కోసం డబ్బు ఖర్చు చేసే బదులు ఆ మొత్తాన్ని పంచాయతీ సూచించే సమస్యల పరిష్కారానికి వెచ్చిస్తే వారి వ్యాపార ప్రకటనను పంచాయతీ అధికారిక సోషల్ మీడియా ప్రింట్ మీడియా ద్వారా ప్రచారం చేయనుంది దీని ద్వారా కాలుష్యాన్ని తగ్గించి సమాజానికి మేలు చేసే మార్గం చూప బడుతుంది అందులో భాగంగా నాగాయలంక డీసీ చైర్మన్ బండ్రెడ్డి నాగమల్లికార్జునరావు, వ్యాపార సంస్థ అయిన నాగలక్ష్మి ట్రేడర్స్ పేరుపై టీ కొత్తపాలెం పంచాయతీకి నీళ్ల మోటారు పైపులు తదితర సామాగ్రివి పంచాయతీ కార్యదర్శి ఆది అశోక్‌లకు అందించారు.

## పెన్షన్లు పంపిణీ

**ఎ కొండూరు, మేజర్ న్యూస్:** ఏ కొండూరు మండలం మంత్రియా తండా గ్రామపంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలోమండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు భరోతు పీక్లా నాయక్, మాజీ ఏఎంసీ చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి, ఎస్టి సెల్ ప్రధాన కార్యదర్శి బాణవతు భీమా నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు కె వసుంధరరావు, గ్రామ పార్టీ సెక్రటరీ బాలు, మహేంద్ర, మాజీ సెక్రెటరీ కెరవి మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు రమేష్,బూత్ కన్వీనర్లు పలువురు పాల్గొన్నారు.

## మైలవరంలో సీఎంఆర్ఎఫ్ కింద ఆర్థిక చేయూత



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం నియోజక వర్గంలో ముఖ్యమంత్రి సహాయనిధి కింద ఇప్పటివరకు 1069 మందికి రూ.8.29 కోట్ల ఆర్థిక చేయూత అందించినట్లు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ వెల్లడించారు. మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన సోమవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ తాజాగా జి.కొండూరు మండలంలోని 40 మందికి రూ.23,89,677లు మంజూరైనట్లు పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ కింద సత్వరమే ఆర్థిక సాయాన్ని అందజేస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి సహాయనిధి అత్యధికంగా మంజూరైన నియోజకవర్గాల్లో మన మైలవరం నియోజకవర్గం రాష్ట్రంలోనే తొలి పది స్థానాల్లో ఒకటిగా ఉందన్నారు. పేద ప్రజలకు అండగా ఉంటూ వారికి తక్షణమే సాయం అందజేస్తున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కి, కూటమి ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల అధ్యక్షులుగా నియమితులైన వెంకటేశ్వరరావు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆశీస్సులతో జి.కొండూరు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన వేములకొండ వెంకటేశ్వరరావు ని పినపాక గ్రామంలోని వారి నివాసంలో మండలంలోని కట్టుబడి పాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ, కూటమి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కారించి అభినందనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో కట్టుబడి పాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు బాణావత్తు నాగేంద్ర ప్రసాద్, బుస్సు లక్ష్మణ్, బూత్ కన్వీనర్లు బుస్సు ప్రసా ద్, బాణావత్తు శ్రీనివాస్ నాయక్, మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కావిటి వెంకట్రావు, బిజెపి మండల అధ్యక్షులు జల్లా భోజిరాజు, పినపాక గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాలి శ్రీనివాసరావు, సీనియర్ నాయ కులు నక్కనబోయిన సాంబయ్య, ఎన్టీఆర్ జిల్లా ఐటిడిపి కార్యనిర్వహక కార్యదర్శి నక్కనబోయిన దుర్గా జగదీష్, కట్టుబడి పాలెం, పినపాక గ్రామ తెదేపా సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కూటమి పక్షాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కళకళలాడుతున్న చవితి పందిళ్లు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుని మండలంలోని అన్ని గ్రామాల్లో నవరాత్రుల పందిళ్లు కళకళలాడుతున్నాయి. గుడ్లవల్లేరులోని వేణుగోపాస్వామి ఆలయంలో లక్ష వత్తులతో దీపార్చనలను చేపట్టారు. బాల వినాయక కమిటీ యువకులు వేడుకల్లో భాగం గా శ్రీలక్ష్మీ మోటార్స్ సిహెచ్.ఉపేంద్ర, స్వాతి దంపతుల ఆధ్వర్యంలో చిన్నారులతో ప్రదర్శించిన నత్య ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. అలాగే గుడ్లవల్లేరు శ్రీ విఘ్నేశ్వరా యూత్ నిమజ్జనోత్సవ కార్యక్రమాన్ని సందడిగా నిర్వహించారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## మైలవరంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గౌరవ మైలవరం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సూచన మేరకు పెన్షన్‌కు అర్హులైన వారి ఇంటి ఇంటికి తిరిగి పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేయడం జరుగుతున్నది.గత కొంతకాలం నుండి వైసీపీ పార్టీ వికలాంగులకు పెన్షన్ తీసివేసినారు అని దుష్ప్రచారం చేస్తుందని కానీ అది నిజం కాదు అర్హులైన ప్రతి ఒక్క వికలాంగునికి పెన్షన్ ఇవ్వడం జరిగినది. ఇకనైనా వైసీపీ పార్టీ వారు దుష్ప్రచారం మానుకోమని లేనిచో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించడం జరిగినదిఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, మైలవరం పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్య పరిష్కారంలో ఉదాసీనతను ఉపేక్షించను

- నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై సస్పెన్షన్ వేటే
- ప్రజల సమస్యను తన సమస్యగా భావించి పరిష్కారానికి కృషిచేయాలి
- కలెక్టరేట్‌లో నూతన ఒరవడికి శ్రీకారంచుట్టిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ
- జిల్లాస్థాయి పీజీఆర్ఎస్‌కు 92 అర్జీలు

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 1, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు వచ్చే ప్రతి అర్జీపైనా ప్రత్యేకంగా దృష్టిసారించాలని, సమస్య పరిష్కారంలో ఉదాసీనతను ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై సస్పెన్షన్ వేటు తప్పదని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పీజీఆర్ఎస్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తోందని, ప్రజల సమస్యల పరిష్కార ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తోందని వివరించారు. ఈ నేపథ్యంలో ప్రజల జీవితాలతో ముడిపడిన అర్జీలపై ప్రత్యేక దృష్టిపెట్టాలని, ప్రజల సమస్యలను తమ సమస్యలుగా భావించి పరిష్కారానికి కృషిచేయాలని ఆదేశించారు. ఎండార్స్‌మెంట్ ఇచ్చేసి చేతులు దులుపుకుంటే సహించేది లేదని, తప్పనిసరిగా సమస్యకు సరైన విధంగా పరిష్కారం చూపాల్సిందేనని స్పష్టం చేశారు. మీ నిర్లక్ష్యం, ఉదాసీనత ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తుందని, అర్జీలను సరైన విధంగా పరిష్కరించలేనంత సమయం లేదా? రోజులో ఒక్క గంట అర్జీల పరిష్కారంపై పెడితే అద్భుతమైన ఫలితాలు వచ్చి, ప్రభుత్వం ఆశించినట్లు ప్రజల్లో సుపరిపాలనపై నమ్మకం ఏర్పడుతుందన్నారు. ఇప్పటికే పలుమార్లు సూచనలు చేశానని.. ఇకపై ఉపేక్షించనని, మీ తీరు మారకుంటే నాతీరు మార్చుకుంటానని జిల్లాకలెక్టర్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు.

**కొత్త ఒరవడికి శ్రీకారం..** ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్)లో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ నూతన ఒరవడిని అమలు చేస్తున్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) అమలు అర్జీదారులకు ఎంతో సంతృప్తినిచ్చింది. ఇప్పటివరకు కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్‌కు అర్జీదారుడు వారి సమస్యను నేరుగా వేదిక వద్ద ఉన్న జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డీఆర్‌వోలను కలిసి అర్జీలను సమర్పించి వారి సమస్యలను విన్నవించుకునేవారు. ఆర్జీదారుని సమస్యను విని పరిష్కారం కోసం సంబంధిత జిల్లా అధికారులను పిలిచి ఆర్జీలను అప్పగించేవారు. ఇప్పటి నుంచి నిర్వహించే పీజీఆర్ఎస్ ఇందుకు భిన్నంగా కొనసాగింది. అర్జీదారుడు వారి ఆర్జీలను నమోదు చేసుకొని ముందుగా సమస్యకు సంబంధించిన జిల్లా అధికారిని కలిసే విధంగా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకున్నారు. అర్జీదారుని సమస్యపై సంబంధిత జిల్లా అధికారి అర్జీదారుడుకు ఎదురైన సమస్యకు గల మూల కారణం తెలుసుకుని సమస్య పరిష్కారం కొరకు ఇంతకు ముందు గ్రామ, మండల, డివిజన్ స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినదీ లేనిదీ తెలుసుకోవడంతో పాటు సమస్య పరిష్కరించేందుకు కిందిస్థాయి అధికారులు చూపిన అలసత్వం లేదా ఇబ్బందులకు గురి చేయడం వంటి విషయాలను పరిశీలించి సమస్య పరిష్కారం ఏ స్థాయిలో చేయవలసి ఉన్నదో క్షుణ్ణంగా పరిశీలించి ఇందుకు సంబంధించి సమగ్ర వివరాలను అర్జీలో నమోదు చేసి చర్యల నిమిత్తం అర్జీదారుడు జిల్లా కలెక్టర్‌ను కలిసే విధంగా పీజీఆర్ఎస్‌లో మార్పులు తీసుకువచ్చారు. ఈ మార్పు వల్ల కింది స్థాయి నుండే సమస్య పరిష్కారంలో ఉన్న ఇబ్బందులు తెలుసుకోవడంతో పాటు సమస్య పరిష్కారం



అవుతుందనే నమ్మకం అర్జీదారులలో కల్పించేందుకు వీలవుతోంది. కార్యక్రమంలో మొత్తం 92 అర్జీలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అర్జీకి సంబంధించిన సమస్యను పరిష్కరించేందుకు అర్జీదారుడు చెప్పే విషయాన్ని ఓపిగ్గా వినాలని సమస్య పరిష్కారంలో కింది స్థాయిలో జరుగుతున్న జాప్యాన్ని, అలసత్వం, ఆర్జీదారుడు పడుతున్న ఇబ్బందులు వంటి వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సాధ్యమైనంతవరకు జిల్లా అధికారుల స్థాయిలోనే పరిష్కారం చూపాలన్నారు. ఈ విషయంలో ఎవ్కెనా ఇబ్బంది ఉంటే ఆర్జీలో నమోదు చేసి తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. పిజిఆర్ఎస్ పై ప్రజల పెట్టుకున్న నమ్మకానికి మరింత బలం చేకూర్చేలా అధికారుల పనితీరు ఉండాలన్నారు. ఇకపై ఆర్జీల పరిష్కారంలో ఎటువంటి జాప్యం జరిగిన అందుకు సంబంధిత జిల్లా అధికారిదే భాధ్యత వహించాల్సి ఉంటుందని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, కేఆర్‌సీసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.పోసిబాబు, ఏసీపీ కె.వెంకటేశ్వరరావు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పింఛన్లతో సామాజిక భద్రతకు భరోసా





**అత్యంత పారదర్శకంగా పెన్షన్ల పంపిణీ**

**పెన్షన్ల పంపిణీలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్**

**ఎన్‌టీఆర్ జిల్లా/జగ్గయ్యపేట,సెప్టెంబర్ 01, మేజర్ న్యూస్ :** ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్లతో పేదల సామాజిక భద్రతకు భరోసా లభిస్తోందని.. అత్యంత పారదర్శకంగా పెన్షన్ల పంపిణీ జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య).. జగ్గయ్యపేట మండలం, చిల్లకల్లులో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. పింఛనుదారులతో మాట్లాడి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగారు. ప్రభుత్వ సిబ్బందితో ఇంటివద్దకే ఠంచనుగా వచ్చి పెన్షన్లు అందిస్తుండటంపై లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా పెన్షన్ల పంపిణీ చేపడుతున్నామని.. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు, కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో 2,30,277 పెన్షన్లకు గాను దాదాపు రూ. 99.55 కోట్లు అందించడం జరుగుతోందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కార్యక్రమంలో నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ప్రతిభ చాటిన గుడ్లవల్లేరు ఫార్మసీ విద్యార్థులు



**గుడ్లవల్లేరు సెప్టెంబరు 1 మేజర్ న్యూస్ :** స్థానిక గుడ్లవల్లేరులోని వి. వి. ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల విద్యార్థులు క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా చేబ్రోలు హనుమయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ చోడవరంలో నిర్వహించిన సాంస్కృతిక, క్రీడా పోటీలలో పాల్గొని విజయం సాధించారు. ఈ పోటీలలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ కళాశాలల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. గుడ్లవల్లేరు ఫార్మసీ కళాశాలలో బీఫార్మసీ నాలుగవ సంవత్సరం చదువుతున్న ఎన్ జయశ్రీ, వి భావన క్యారమ్స్ డబుల్స్ లో రెండవ స్థానంలో నిలిచారు. సాంస్కృతిక పోటీల్లో భాగంగా నిర్వహించిన జానపద నృత్య ప్రోటీలలో బీఫార్మసీ మూడవ సంవత్సరం చదువుతున్న ఝాన్సీ లక్ష్మి. వై లక్ష్మి శరణ్య. పి జాఫ్రిన్ ఎస్ లావణ్య, పీ స్వప్నిక, జె హనీషా, ఆర్ గాయత్రి అద్భుత ప్రదర్శన కనబరిచి రెండవ స్థానంలో నిలిచారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ లక్ష్మణరావు తెలిపారు. ఈ సందర్భంగా విజయం సాధించిన విద్యార్థులకు ప్రశంసా పత్రంతో పాటు మొమెంటో బహుకరించారు. విద్యార్థులను ప్రోత్సహించిన స్పోర్ట్స్ ఇన్చార్జి డాక్టర్ బాలకృష్ణ, కల్చరల్ ఇన్చార్జ్ డాక్టర్ రజిని, అధ్యాపకురాలు కుందనాను ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.లక్ష్మణరావుతో పాటు అధ్యాపకులు అభినందించారు.

# అనాధ పిల్లలకు చేయూతనివ్వాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలోని పిల్లల సంరక్షణ కేంద్రాల్లో ఉంటున్న అనాధ పిల్లలకు చేయూతనిచ్చేందుకు సహృదయంతో ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మార్గదర్శిలను కోరారు.సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్లోని తన చాంబర్లో బాలల సంరక్షణ సంస్థలకు జిల్లా స్థాయి ఆమోద కమిటీ సమావేశం జరిగింది. జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్ తో కలిసి జిల్లాలోని పిల్లల సంరక్షణ కేంద్రాల స్థితిగతులపై చర్చించి అర్హత గల సంరక్షణ కేంద్రాలకు అనుమతులు మంజూరు చేశారు. జిల్లాలో సంరక్షణ కేంద్రాల నిర్వహణకు మొత్తం 36 మంది దరఖాస్తు చేసుకోగా వాటిలో 23 కేంద్రాలకు ఆమోదం ఇస్తున్నట్లు కమిటీ నిర్ణయించింది. 23 కేంద్రాలలో 2 ప్రభుత్వ సంరక్షణ కేంద్రాలు కాగా, 21 ప్రభుత్వేతర సంస్థలకు (ఎన్జీవోలు) కమిటీ అనుమతులు మంజూరు చేసింది.ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ జిల్లాలోని వివిధ సంరక్షణ కేంద్రాలలో ఉంటున్న 15 మంది అనాధ పిల్లలకు ప్రభుత్వ జీవో నెంబర్ 47 ప్రకారం వారికి అనాథ ధృవీకరణ పత్రాలు అందించారు. దీని ద్వారా వారికి విశ్వవిద్యాలయం స్థాయి చదువుల వరకు విద్యలో మూడు శాతం అదనపు రిజర్వేషన్ సౌకర్యం లభిస్తుందని కలెక్టర్ పిల్లలకు వివరించారు. అనాధ పిల్లలతో ఆయన ఆప్యాయంగా ముచ్చటిస్తూ బాగా కష్టపడి చదువుకోవాలని, జీవితంలో ఉన్నతంగా ఎదగాలని అభిలాషించారు.అనంతరం జిల్లా కలెక్టర్ నియోజకవర్గ పి ఫోర్ కార్యక్రమ ప్రత్యేక అధికారులను తన చాంబర్ కు పిలిపించి, బంగారు కుటుంబాలను తయారు చేయడంలో భాగంగా ఇటువంటి అనాధ పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు మార్గదర్శులను ఎంపిక చేయాలని, తద్వారా పి ఫోర్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం నెరవేరుతుందని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పి సత్యనారాయణ, ఐసిడిఎస్ పిడి ఎంఎన్ రాణి, జిల్లా ప్రొబెషన్ ఆఫీసర్ సత్యవతి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ కే సువార్త, సామాజిక కార్యకర్త అన్నామణి, జిల్లా బాలల సంరక్షణ అధికారి మధుబాబు, జిల్లా రిజిస్ట్రార్ గోపాలకృష్ణ తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్య నందు నందిగామ, నందిగామ రూరల్, వీరులపాడు, చందర్లపాడు మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.
ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999